AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 228 | శనివారం 20, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# టచ్ చేస్తే కాలి మసై పోతావ్

- నేను హైటెన్షన్ వైర్ లాంటి వాడిని
- ఇక్కడున్నది రేవంత్ అని తెలుసుకో
- పాలమూరు నుంచి కెసిఆర్ గెలిచినా చేసిందేమీ లేదు
- ప్రాజెక్టులు కట్టకుండా ఎండబెట్టిన ఘనుడు కెసిఆర్
- కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిఆర్ఎస్‌తో కలసి బిజెపి కుట్రలు
- ప్రజలను బానిసలు చేసిన గజ్వేల్ దొరలు, గద్వాల గడీల దొరసాని
- వంశీచంద్ నామినేషన్ ర్యాలీలో సిఎం రేవంత్ ఘాటు విమర్శలు

2లో



కేసీఆర్‌కు కాలం చెల్లిందని.. కారు షెడ్డుకు పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి. ఈ సాయంత్రానికి నీ దొడ్లో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉంటారో లెక్క పెట్టుకో అని కేసీఆర్‌కి రేవంత్ సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో.. మాడి మసైపోతావు అంటూ హెచ్చరించారు.



## నామినేషన్ వేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

వివరాలు 2లో

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ వేశారు.



## రెండో రోజూ నామినేషన్ల పర్వం

వివరాలు 2లో

నిజామాబాద్‌లో బాజిరెడ్డి, పెద్దపల్లిలో వంశీ దాఖలు



## కపటనీతికి మారుపేరు కాంగ్రెస్

అన్నిర్గాలను మోసం చేసిన ఘనత

ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

కపట నీతికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజల కు.. ముఖ్యంగా యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు.

వార్త 2లో

## ఫేక్ న్యూస్ షేర్ చేయొద్దు

జైలుకు పోతారు

ఉప ముఖ్యమంత్రి భట్టి

సోషల్ మీడియాలో తప్పుడు వార్తలతో ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని, ప్రజలు కూడా సరైన నిర్ణయం తీసుకోవాలంటే వాస్తవాలు తెలుసుకోవా లన్నారు. ప్రజలను ఆందోళన కలిగించే ప్రచారం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



వార్త 2లో



## తెలంగాణలో ఆడవాళ్లు లిక్కర్ దందా చేయరు

కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం

మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

వార్త 2లో

## కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలి

- ఎంపిలుగా బండి, వినోద్‌లు చేసిందేమీ లేదు
- కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ నియోజకవర్గ అభివృద్ధికి ఏమైనా చేశాడా?, ఏదైనా గ్రామంలో తిరిగాడా? అని ప్రశ్నించారు.

వార్త 2లో





## దేశవ్యాప్తంగా తొలిదశ పోలింగ్ ప్రశాంతం

భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు
రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ
మధ్యప్రదేశ్‌లో ఓటేసిన కమల్‌నాథ్



వార్త 2లో



## బీజేపీ నేతలు గ్రాఫిక్స్ హీరోలు.. జగ్గారెడ్డి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ పడిపోవడంతో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్రమోదీలకు నిద్ర పట్టడం లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీజేపీ నేతలు తాము దేశభక్తులమంటూ డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలైన దేశభక్తులు రాహుల్ గాంధీ కుటుంబమేనని చెప్పారు. రాహుల్ గాంధీకి డబ్బా కొట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. డూప్లికేట్ బీజేపీ నేతలు డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు గ్రాఫిక్స్ హీరోలని సెటైర్లు గుప్పించారు. ఇప్పుడు వస్తున్న సినిమాల్లో పస లేదని చెప్పారు.

# ఫేక్ న్యూస్ షేర్ చేయొద్దు

## జైలుకు పోతారు

## ఉప ముఖ్యమంత్రి భట్టి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సోషల్ మీడియాలో తప్పుడు వార్తలతో ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని, ప్రజలు కూడా సరైన నిర్ణయం తీసుకోవాలంటే వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలను ఆందోళన కలిగించే ప్రచారం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, రూ.7 వేల కోట్ల బ్యాలెన్స్ ఉంది అంటున్నారు బీఆర్ఎస్ వాళ్లు.. కానీ అప్పటికే ఖజానాలో 3960కోట్లు లోటు ఉందని తెలిపారు. రూ. 7 వేల కోట్లు ఎవరు తిన్నారు.. ఎటు పోయాయి.. ఎవరి అకౌంట్ లోకి పోయాయి? అని భట్టి ప్రశ్నించారు. వాస్తవాలు కప్పిపుచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలల్లో మేము రూ.26 వేళా కోట్ల అప్పులు కట్టినామన్నారు. రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అని తాము ఎప్పుడూ అనలేదని అంటూ త్వరలోనే రుణమాఫీ చేస్తామని అన్నారు.

**ఆర్థిక పరిస్థితిపై చర్చకు సిద్ధం**

రూ.3927 కోట్ల పవర్ సబ్సిడీ చెల్లించినట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు. డైట్.. మధ్యాహ్నం భోజనం నిధులు.. మహిళా సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. ఆర్థిక పరిస్థితిపై చర్చకు తాను సిద్ధమన్నారు. మార్చి నుంచి 15673 మెగావాట్ల డిమాండ్ వచ్చిందని, అయినా.. కట్ లేకుండా పవర్ అందించామని క్లారిటీ ఇచ్చామన్నారు. ఏప్రిల్.. మే నెలల్లో కూడా పవర్ డిమాండ్ ఎంత పెరిగినా.. అందుబాటులో ఉంచాం విద్యుత్ అన్నారు. ఎన్టీపీసీ నుండి విద్యుత్జ్ ఉత్పత్తి చేసి వినియోగదారులకు అందిస్తే.. 8 నుండి 9 రూపాయల యూనిట్ ఖర్చు అవుతుందన్నారు. కానీ, సోలార్ పవర్ పెడితే.. 5 రూపాయలకే వచ్చే 25ఏళ్లకు సప్లై చేస్తాం అంటున్నాయని, అధిక రేటు ఎందుకు పెట్టినట్టు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వ్యవహారం పైశాచికతత్వం ఉందన్నారు. రూ. 20 కి యూనిట్ విద్యుత్ కొన్నదని అన్నారు. గ్రీన్ పవర్ ని రాష్ట్రానికి తక్కువ ధరకు అందిస్తామన్నారు.

**అయిదేళ్లూ పరిపాలిస్తాం..**

సమస్యలు పరిష్కారం చేసే తమ ప్రభుత్వం ఉండదని అంటున్న కేసీఆర్, త లకిందులు తప్పస్సు చేసినా అయిదేళ్లు సుస్థిరంగా ప్రజాపాలన సాగిస్తామన్నారు భట్టి . ట్యాక్స్.ట్యాక్స్ పై విపక్షాల ఆరోపణలపై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ తన లాంటి వాళ్లు తపనతో రాష్ట్రాన్ని నిర్మించే పనిలో ఉన్నామన్నారు. తమ లాంటి వాళ్ళను అడ్డుకోవడానికి కొందరు కుట్ర దారులు ట్యాక్స్.. ట్యాక్స్ అని ఆరోపిస్తున్నారని తెలిపారు. ఎస్ ఎల్ బి సి ని పదేళ్ళలోకెసిఆర్ అసలు పట్టించుకోలేదని అంటూ తాము డిండి.. నక్కల గండి లాంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. 10 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాటలకు బట్టి కౌంటర్ ఇచ్చారు. నిజంగా తెలంగాణ మీద ప్రేమ ఉంటే.. ఖమ్మంలో 2 లక్షల ఎకరాల భూమి ఏపీకి ఇచ్చారని ,దానిని ఆర్టినెన్స్ తెచ్చి ఆ భూములు తెలంగాణకు తిరిగి ఇవ్వలన్నారు. .. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు ఇచ్చామని చెప్పడం సరికాదంటూ రాష్ట్ర వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేల 235 కోట్లు అని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో చాలా మంది బ్లాక్ మెయిల్ చేశారని.. ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది తప్పు కాదా? అని ప్రశ్నించారు.

# కపటనీతికి మారుపేరు కాంగ్రెస్

## అన్నివర్గాలను మోసం చేసిన ఘనత

## ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కపట నీతికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు.. ముఖ్యంగా యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు. తమ 120 రోజుల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులతో సహా అందరికీ ద్రోహం చేయడం ప్రారంభించిందని ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రియాంక గాంధీ వంటి కాంగ్రెస్ అగ్రనాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని, కానీ.. అధికారంలోకి వచ్చాక అసలు అటువంటి హామీ ఏమివ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట మార్చారని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఫిబ్రవరి 1 నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అన్ని వార్తాపత్రికల మొదటి పేజీల్లో తమ జాబ్ క్యాలెండర్ గురించి ప్రకటనలు ఇచ్చింది. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలకు కేవలం నియామక పత్రాలను ఇచ్చి ఆ ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా తమ ఖాతాలో వేసుకుంటోంది. అన్ని పోటీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామన్న హామీపై యూ టర్న్ తీసుకుంటూ.. టెట్ పరీక్ష ఫీజును రూ.400 నుంచి రూ.2వేలకు పెంచింది. బల్మూరి వెంకట్ వంటి ఆ పార్టీ నాయకులను ఎన్నో కోర్టు కేసులు వేసి.. అనేక పోటీ పరీక్షలు రద్దవ్వడానికి కారణమయ్యారు. నిరుద్యోగుల ఉసురు పోసుకుని, ప్రతిఫలంగా వెంకట్ ఎమ్మెల్సీ పదవిని అందుకున్నాడు. కానీ.. ప్రభుత్వ ఉద్యోగ ఆశావహులను మాత్రం దిక్కుతోచని స్థితిలో వదిలేసింది కాంగ్రెస్. ఆ పార్టీ అసలు రంగు ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తమని నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశారు.

# తెలంగాణలో ఆడవాళ్లు లిక్కర్ దందా చేయరు

## కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం

## మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఆడపిల్లలు లిక్కర్ దందా నడపరని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. మరికొద్ది రోజుల్లో కేసీఆర్ ఇంట్లో వాళ్ళు జైలుకు వెళ్లక తప్పదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌పై మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. 1985లో కేసీఆర్ మొదటిసారిగా సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి 39 ఏండ్లుగా సిద్దిపేటలో కుటుంబ పాలన సాగుతోందని విమర్శించారు. శుక్రవారం నంగునూర్ మండలం కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ అంటే కాళేశ్వర రావు అంటారు కానీ నంగునూర్ లోని ఒక్క చెరువులో నీళ్ళు లేవని విమర్శించారు. ఎన్నికలు కవితను తీహార్ జైలు నుంచి బయటకు తెచ్చే ఎన్నికలు కావన్నారు. రఘునందన్‌రావు దుబ్బాకలో ఓడిపోవడం ఎంత నిజమో కామారెడ్డిలో కేసీఆర్‌ను బీజేపీ వాళ్లు ఓడించింది అంతే నిజమన్నారు. రూ.1600 కోట్లతో సిద్దిపేట నుంచి ఎలకతుర్తి వరకు కేంద్ర నిధులతో రోడ్ పనులు నడుస్తున్నాయన్నారు. ఇంకా ఐదేండ్లు ఉచిత రేషన్ బియ్యం అందిస్తామన్నారు. రేవంత్ రెడ్డి గెలిచి నాలుగు నెలలు అయినా రూ.4 వేల పించన్ ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి లంకె బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా?.. లేదా ఖాళీ బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా? అని వ్యాఖ్యలు చేశారు. మోదీ రైతులకు సబ్సిడీతో ఎరువుల బస్తాలు అందించారన్నారు. హరీష్‌రావు గట్టు మీద నిల్చున్నారని.. కాంగ్రెస్‌లోకి పోతారా?.. అందులోనే ఉంటారా? అనేది తెల్వదంటూ కామెంట్స్ చేశారు. దేశం బాగుండాలి అంటే బీజేపీ గెలవాలన్నారు. రాష్ట్రంలో ఒక్క ముదిరాజ్ ఎమ్మెల్యే గెలిస్తే ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 న రెండు లక్షల రుణమాఫీ చేస్తానని నేటికీ రుణమాఫి చేయలేదని విమర్శించారు. దేశంలోని ఇస్లామిక్ తీవ్రవాదం పోవాలి అంటే.. హిందూ మత రక్షణ జరగాలి అంటే నరేంద్ర మోడీ గెలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కులం పేరుతో చేస్తున్న రాజకీయాలను తిప్పి కొట్టాలని రఘునందన్ రావు పిలుపునిచ్చారు.

# టచ్ చేస్తే కాలి మస్సై పోతావ్

## నేను హైటెన్షన్ వైర్ లాంటి వాడిని ఇక్కడున్నది రేవంత్ అని తెలుసుకో

## పాలమూరు నుంచి కెసిఆర్ గెలిచినా చేసిందేమీ లేదు

## ప్రాజెక్టులు కట్టకుండా ఎండబెట్టిన ఘనుడు కెసిఆర్

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిఆర్ఎస్‌తో కలసి బిజెపి కుట్రలు

## ప్రజలను బానిసలు చేసిన గజ్వేల్ దొరలు, గద్వాల గడీల దొరసాని

## వంశీచంద్ నామినేషన్ ర్యాలీలో సిఎం రేవంత్ ఘాటు విమర్శలు



**మహబూబ్‌నగర్, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్‌కు కాలం చెల్లిందని.. కారు షెడ్డుకు పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి. ఈ సాయంత్రానికి నీ దొడ్లో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉంటారో లెక్క పెట్టుకో అని కేసీఆర్‌కి రేవంత్ సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో.. మాడి మస్సైపోతావు అంటూ హెచ్చరించారు. పార్లమెంటులో నోరు లేకపోయినా పాలమూరులో ఇల్లు లేకపోయినా 2009 లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు గెలిపించారని చెప్పారు. కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్న పాలమూరులో ఎందుకు ప్రాజెక్టులు కట్టలేదని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సహకరించలేదన్నారు. పరిశ్రమలను జిల్లాకు తీసుకురాలేదని కానీ మళ్లీ కేసీఆర్ ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్‌లో పాలమూరు గురించి ఏనాడు మాట్లాడలేదన్నారు. ప్రజలు కారును బొంద తీసి పాతి పెట్టారని ఎద్దేవా చేశారు. కారును తూకం పెట్టి అమ్ముడేనని సెటైర్లు గుప్పించారు. రేవంత్ రెడ్డి హై టెన్షన్ వైర్ అని చెప్పారు. ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటానని స్పష్టం చేశారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వమని.. స్వయం సహాయక బృందాలతో మహిళా సంఘాలను ఆదుకున్నామని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోయినా తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టంచేశారు. కేంద్రం నుంచి రూ.30 వేల కోట్లు రాబట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. గజ్వేల్ దొరలు – గద్వాల గడీల దొరసాని ప్రజలను బానిసల్లాగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పాలమూరుకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పాలమూరుకి ఇప్పుడు సువర్ణ అవకాశమొచ్చిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించే బాధ్యత తమదని తెలిపారు. మీ బిడ్డగా అడుగుతున్న.. .ఒక్కసారి పాలమూరులోని రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించాలని కోరారు. బీజేపీ నేత డీకే అరుణ మోదీ పార్టీలో ఉందన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేకపోయిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. 100 రోజులు కాకమునుపే ప్రభుత్వాన్ని కులదోయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పదేళ్లు రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో మోదీ పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. నాడు పలుగు, పారాబట్టి పాలమూరు నుంచి వలసలు పోయేవారని చెప్పారు. నేడు అదే పాలమూరు బిడ్డ నాయకుడై దేశం నలుమూలలు తిరిగి పాలమూరు ప్రతిష్ఠ పెంచారని అన్నారు. వంశీ చంద్ రెడ్డి ని, మల్లు రవిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పాలమూరు కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టాం. పదేళ్లుగా ఈ జిల్లాను ఎడారిగా మార్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా? పార్లమెంటులో నిద్రపోవడానికా భారాసకు ఓటు వేయాలని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం మూడునెలలు మాత్రమే అయ్యిందని, పిట్టల దొరకు తాతయ్యగా కేసీఆర్ తయారయ్యారని విమర్శించారు. పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. పనిలోపనిగా బీజేపీ అభ్యర్థి డీకే అరుణపైనా విరుచుకుపడ్డారు. పదేళ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేసీఆర్ పాలనను చూశామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని, తమను ఓడించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలమూరు నుంచి గెలిచి చేసిందేమి లేదని విమర్శించారు. పాలమూరును కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని... పాలమూరు లిఫ్ట్ ను కూడా పూర్తి చేయలేదన్నారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదని.. డీకే అరుణ కూడా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి కావలంటే 2 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిపించాలని కోరారు సీఎం రేవంత్. వంశీచంద్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు.

# దేశవ్యాప్తంగా తొలిదశ పోలింగ్ ప్రశాంతం

## భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం

## తమిళనాడులో స్టాలిన్ సహ ప్రముఖుల ఓటు

## రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ

## మధ్యప్రదేశ్‌లో ఓట్ వేసిన కమల్‌నాథ్





**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశంలో తొలివిడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ శుక్రవారం ఉదయం ప్రారంభం అయ్యింది. తొలి విడతలో 21 రాష్ట్రాల్లోని 102 స్థానాలకు పోలింగ్ జరిగింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పలువురు నేతలు ఇప్పటికే తమ ఓటు హక్కు వినియోగి ంచుకున్నారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తికేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో ఓ గంట ముందుగానే పోలింగ్ ముగియనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది. డీఎంకే, ఏడీఎంకే, బీజేపీ కూటముల మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. రాజస్తాన్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ పక్రియను ప్రారంభించారు ఎన్నికల అధికారులు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూ లైన్లలో నిల్చున్నారు. రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది. మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు. దీంతో మధ్యాహ్నం సమయానికే మంచి పోలింగ్ శాతం నెలకొనే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# రెండోరోజూ నామినేషన్ల పర్వం

## నిజామాబాద్‌లో బాజిరెడ్డి,

## పెద్దపల్లిలో వంశీ దాఖలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు రెండు సెట్ల నామినేషన్లు అందించారు. బాజిరెడ్డి వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, గణెశిష్ గుప్తా, నిజామాబాద్, జగిత్యాల జడ్పీ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ పసందర్భంగా బిఆర్ఎస్ మాత్రమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. అలాగే పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ నామినేశన్ వేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం మాట్లాడిన ఆయన.. ఎంపీగా గెలిపిస్తే పెద్దపల్లి ప్రజలకు సేవ చేస్తానన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో తుపాకీ తూటాలకు ఎదురు నిలిచిన వ్యక్తి కాకా వెంకటస్వామి అన్నారు. నిరుపేదలకు పట్టాలు ఇచ్చి గుడిసెలు వేయించిన ఘనత కాకా వెంకట స్వామి దన్నారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలి

## ఎంపిలుగా బండి, వినోద్‌లు చేసిందేమీ లేదు

## కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ నియోజకవర్గ అభివృద్ధికి ఏమైనా చేశాడా?, ఏదైనా గ్రామంలో తిరిగాడా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి వాళ్ళ పార్టీ నేతలకు కూడా చెయ్ కలుపరని వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లోని శుభం గార్డెన్‌లో హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయని, వచ్చే ఆగష్టు 15లోపు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. వచ్చే వానాకాలం పంటకి 500 రూపాయల బోనస్ ఇస్తామన్నారు. తాను ఎంపీగా అయిదు సంవత్సరాలు ఏం చేశానో, బండి సంజయ్, వినోద్ కుమార్ ఎంపీలుగా ఏం చేశారో చర్చిద్దాం అని సవాల్ విసిరారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి ఎంపిక పార్టీ అధిష్టానం చూసుకుంటుందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 304 బూతులలో పార్టీ అభ్యర్థికి మెజారిటీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# నామినేషన్ వేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**నాగర్‌కర్నూల్, అక్షిత ప్రతినిధి :**

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ వేశారు. మొదటి సెట్ నామినేషన్ పత్రాలను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పీ ఉదయ్ కుమార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్ హాజరయ్యారు.

# వరంగల్ నగరంలో వోటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు: జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ప్రావీణ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**




వరంగల్‌ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.వరంగల్ పట్టణంలో వోటింగ్ శాతం పెంచేందుకు జిల్లా పాలన యంత్రాంగం చేపడుతున్న చర్యల్లో భాగంగా వరంగల్ కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ వద్ద శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ప్రావీణ్య అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్ లతో కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగారు.ఈ సందర్భంగా కలెక్టర్కలెక్టర్ మాట్లాడుతూ గత 2018 లోకసభ, 2019, 2023 శాసనసభ ఎన్నికలలో వరంగల్ నగరంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అయిందని, ఓటింగ్ శాతాన్ని పట్టణంలో పెంచేందుకు వినూత్న కార్యక్రమాల ద్వారా కళాజాత, 5 కె రన్, మొగ్గుల పోటీలు, ముఖ్యంగా క్యాంపస్ అంబాసిడర్లను కళాశాలలో నియమించి యువ ఓటర్లు అధికంగా ఓటు వేసేలా వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూచర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టరేట్ తో పాటు పబ్లిక్ గార్డెన్స్ వద్ద, వరంగల్ రైల్వే, బస్ స్టేషన్ వద్ద సెల్ఫీ పాయింట్లు ఏర్పాట్లు చేసి యువకులను ఆకర్షించి ఓటు నమోదు శాతం పెంచుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిసి ఓ సంజీవ రెడ్డి, ఏ ఓ శ్రీకాంత్, కాలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ళలోకసభ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.రంజిత్ రెడ్డి విజయం ఖాయం.. కెప్రభాకర్ గౌడ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ కె. ప్రభాకర్ గౌడ్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ళపార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. రంజిత్ రెడ్డీ ఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి సెగ్మెంట్ నుండి భారీ మెజారిటీ ఇవ్వాలనే కృత నిశ్చయంతో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, హాఫిజ్ పెట్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ , ఎం.బి. సి చైర్మెన్ జేరిపేట్ జైపాల్, రఘునాథ్ యాదవ్ లు రంజిత్ రెడ్డి సతీమణి, కుమారులను సైతం రంగంలో కి దింపి వారితో కలిసి ప్రచారంలో ముమ్మరంగా దూసుకుపోతున్నారు అని అన్నారు. మిగతా ప్రత్యర్థి పార్టీలు రంజిత్ రెడ్డి ఊపులో గల్లంతు కావడం ఇక లాంఛనం అని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ను చూసీ ఆకర్షితులైన ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టడం ఖాయం అని ప్రతీ డివిజన్ ప్రచార కార్యక్రమం లో అవగతం అవుతుంది అని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మ రథం పడుతున్నారు అని శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రభాకర్ గౌడ్ ఈ సంధర్భంగా తెలిపారు.

# విద్యార్థి సంఘ నాయకుల పై దురుసుగా ప్రవర్తించిన కళాశాల పై చర్యలు తీసుకోవాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా చింతగట్టు ప్రాంతంలో ఉన్నటువంటి కాళోజీ జూనియర్ కళాశాల ప్రభుత్వ నియమ నిబంధన విరుద్ధంగా సమ్మర్ క్యాంపు పేరు తోని క్లాసులు నిర్వహిస్తున్నారని పలు విద్యార్థి సంఘ నాయకులు కళాశాలను సందర్శించిన సందర్భంగా కళాశాల చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి కులం పేరుతోనీ దూషిస్తూ నానా బూతులు తిట్టారనిఎలాంటి అనుమతులు లేకుండా ఒకే పర్మిషన్ మీద మూడు బ్రాంచ్ లు నడిపిస్తూ అక్రమంగా తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తూ కళాశాల నిర్వహిస్తున్నటువంటి పర్మిషన్ రద్దుచేసి యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని వామపక్ష బహుజన విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నా లో ఏఐఎస్బీ. రాష్ట్ర కార్యదర్శి ఎం ఎ హకీమ్ నవీద్ అబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, టీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరపల్లి మనోజ్ పృధ్విరాజ్, ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ ఇన్చార్జ్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# టేలెపాండ్ నీటి చౌర్యానికి జిల్లా మంత్రులు , రేవంత్ రెడ్డే బాద్యులు

## కృష్ణా నీటి దోపిడీ పై పల్లెలోకి ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలని ప్రజలకు పిలుపు–

## టేల్ పాండ్ నీటి విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే మరో ప్రజా ఉద్యమం తప్పదు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

నదీ జలాలు, సాగు ,తాగు నీటి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ వ్యవహారం అని మాజీ మంత్రి ,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తీవ్ర స్థాయి లో విమర్శించారు.సూర్యాపేట లో మీడియా తో మాట్లాడిన ఆయన పదేళ్లుగా నిండుగా ఉంటూ నల్లగొండ జిల్లా తాగు , సాగు, విద్యుత్ అవసరాలను తీర్చే టెయిల్ పాండ్ చోరీకి గురైంది అన్నారు.ఎటువంటి అనుమతులు లేకుండా టేయిల్ పాండ్ నీటిని ఆంధ్ర ప్రభుత్వం చోరీ చేస్తే ముఖ్యమంత్రికి జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు సోయేలేదన్నారు.ప్రభుత్వం సోయిలేనితనంతో 2014 పరిస్థితిలు పునరావృతం అయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. కేసీఆర్ పారా ద్రోలిన ఫ్లోరోసిస్ మహమ్మారిని తట్టి లేపేలా ప్రభుత్వ పనితీరు ఉందన్నారు.సమైక్యాంధ్ర పాలకుల తొత్తు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.నల్లగొండ జిల్లాలో ఓట్లు వేసిన ప్రజలు జిల్లా మంత్రులకు నేతలకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు.టెయిల్ పాండ్ ఎందుకు ఖాళీ అయింది? దానికి బాధ్యులు ఎవరో ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. దీనికి సమాధానం చెప్పే బాధ్యత ముఖ్యమంత్రి ,జిల్లా మంత్రులపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నీటి వనరుల విషయంలో సోయిలేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు.జిల్లా మంత్రులు తాగిన మైకంలో ఉంది నిర్లక్ష్యం చేస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు.నల్లగొండ జిల్లాలను ఏడారిగా మార్చే ప్రయత్నం జరుగుతుంది అన్నారు.గత 60 ఏళ్ళ కృష్ణా జలాల విషయం లో మన హక్కులను కొట్లాడక జిల్లాను కరువు కోరల్లోకి నెట్టారని అన్నారు.ఫ్లోరోసిస్ కాంగ్రెస్ పాపం వల్లే వచ్చిందన్న జగదీష్ రెడ్డి,హామీలకు మొసపోయి కాంగ్రెస్ కి ఓటేస్తే మత్తునిద్రలో ప్రభుత్వం ఉందన్నారు. టెయిల్ పాండ్ నీటి చౌర్యానికి జిల్లా మంత్రులు , రేవంత్ రెడ్డే బాద్యులు అన్నారు.నీటి చౌర్యం పై విచారణ చేసి, ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి అంటూ డిమాండ్ చేశారు.కృష్ణా నీటి దోపిడీ పై పల్లెలోకి ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మోసపు హామీలను నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేస్తే ప్రజలను కరువులోకి నెట్టారని ఆరోపించారు.హామీలు నెరవేర్చడం పక్కకు పెడితే ఉన్న అవకాశాలను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. టెయిల్ పాండ్ నీటి విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే మరో ప్రజా ఉద్యమం తప్పదని జగదీశ్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యొక్క మీడియా సమావేశంలో యొక్క వీడియోస్ సమావేశంలో ఈ యొక్క మీడియా సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్ రామచంద్రనాయక్ మారీ పెద్ది శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు గోపి సింగ్ నాయక్ కుటుంబానికి సహాయ ,సహకారాలు ఎప్పుడూ ఉంటాయి అని హామీ ఇచ్చిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి( హస్తినాపురం డివిజన్ న్యూస్)**

హస్తినపురం డివిజన్ ఇంద్రసేనరెడ్డి నగర్ కు చెందిన సీనియర్ నాయకులు గోపిసింగ్ నాయక్ శుక్రవారం ఉదయం గుండెపోటు రావడంతో వారిని హాస్పిటల్ కు తీసుకెళ్లడం జరిగింది .వారు హాస్పిటల్ నందు చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వారి నివాసానికి చేరుకొని వారి యొక్క భౌతికకాయనికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .అనంతరం వారి యొక్క కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది .వారి యొక్క కుటుంబానికి నా యొక్క సహాయ ,సహకారాలు వుంటాయని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ ,డివిజన్ అధ్యక్షులు సత్యంచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత మగ్గం శిక్షణ కేంద్రం ప్రారంభం




**వరంగల్, అక్షిత బ్యూరో:**

సిరంగి రా తోట కరీమాబాద్,వరంగల్ లోని మహిళా కమ్యూనిటీ హాల్ లో ఉచిత మగ్గం ట్రైనింగు సెంటర్ ఎఫ్.ఎం.ఎం సాంఘిక సేవ సంస్థ వారి ఆర్థిక సహాయము తో సిరి స్వచ్ఛంధ సంస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా పల్లం పద్మ రవి 32 వ డివిజన్ కార్పొరేటర్ పాల్గొన్నారు. మాజీ సిడబ్ల్యుసి చైర్మన్ మండల పరుశరాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఫ్. ఎం. ఎం సాంగీక సేవా సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్ మహిళలను ఉద్దేశించి పలు సూచనలు ఇచ్చారు. అదే విధంగ సిరి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డా, పరికి సుధాకర్ మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో మహిళలు చైతన్యం అయ్యి అన్ని రంగాలలో ముందంజలో ఉండాల న్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండ రెండు గంటల సమయాన్ని కేటాయించి ఈ శిక్షణలో నైపుణ్యం పొందాలని సూచించారు. తదనంతరం మెటీరియల్ పంచారు.

# మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మైలారం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**చిన్నకోడూరు ఏప్రిల్ 19 అక్షిత న్యూస్ :**



మండల పరిధిలో లోని మైలారం గ్రామం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు గా కాల్వ జగదీశ్వర్, ఉప అధ్యక్షులు గా కొమ్మరాజుల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా జక్కిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శులు గా ఇరుమాళ్ళ ఎల్లయ్య, బూరుగు ముత్తయ్య, యారా రామలు, జక్కిరెడ్డి ఇస్తార్ రెడ్డి, బూత్ కమిటీ మెంబర్స్ గా నముండ్ల వినోద్, జక్కుల నాగరాజు,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గా నిమ్మల వినయ్, ఉప అధ్యక్షులు గా యారా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి యారా రాకేష్, కార్యదర్శులుగా బోనగిరి సంజు, తడూరి మధు, యారా రాజు, అలాగే ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు గా అన్నడి శ్రీచరణ్, ఉప అధ్యక్షులు గా నిమ్మల అజయ్, ప్రధానకార్యదర్శి గోవిందరాం అంజి సెక్రటరీ లు గా కదువా మహేష్ లు ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా మీసం మహేందర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీనీ బలోపేతం చేయాలనీ ప్రభుత్వ సంక్షేమ పథకలు ప్రజల్లోకి తీసుకువెళ్లి మన ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్న ను భారీ మెజారిటీ తో గెలిపించలని అంతే కాకుండా ఓటింగ్ సమయం లో బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీలు రిగ్గింగుకు పాల్పడకుండా సమన్వయం తో పని చేయాలనీ సూచించారు, ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గ సామాజిక జమిలి పోరాట యోధుడు కామ్రేడ్ గౌస్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

భారత సమాజంలో దోపిడీ అసమానతలు పోవాలంటే సామాజిక వర్గ పోరాటాలను జమిలిగా చేపట్టాలని అందుకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని కడవరకు తన వంతు కృషి సాగించిన గొప్ప బహుజన కమ్యూనిస్టు నాయకుడు అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అని ఆయన ఆశయాలను పునికి పుచ్చుకొని ముందుకు సాగాలని ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ లు పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు) జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరత్వం పొందిన కామ్రేడ్ మహమ్మద్ గౌస్ తృతీయ వర్ధంతి సందర్భంగా వరంగల్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాబూరావు జిల్లా నాయకులు కందికొండ కుమారస్వామి ఎండి ఇస్మాయిల్ ఐతం నాగేష్ జన్ను రమేష్ మాలి ప్రభాకర్ అప్పనపురి నర్సయ్య రాయినేని ఐలయ్య జటబోయిన నర్సయ్య ఉడత గణేష్ జూనూరి ఇందు బిక్షపతి మల్లయ్య ఎండి కాజా రవి లతీఫ్ రాజు రాజన్న జ్యోతి ప్రేమలత సుధీర్ లతో లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపాకు అనుకూలంగా పనిచేస్తున్న వెంకట్రామిరెడ్డి

**సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిపై వేటు**

అమరావతి, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం పంచాయతీరాజ్ విభాగంలో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్న వెంకట్రామిరెడ్డి వైసిపికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు. బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు ఆర్‌టిసి డిపోల్లో ఉద్యోగుల సంఘ నాయకుడు చంద్రయ్యతో కలిసి ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి వైసిపిని గెలిపించాలని ప్రచారం చేశారు.

# ఫైనాన్స్ లో నష్టాలను భరించలేక మనస్తాపం చెంది ఊరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఎస్సార్ నగర్ గ్రామానికి చెందిన మార్తా ఓం ప్రకాష్ తండ్రి పేరు నాగయ్య పద్మశాలి వయస్సు నలభై సంవత్సరాలు మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు కాగా మృతుడు ఓం ప్రకాష్ పౌరోహిత్యం నిర్వహిస్తూ వడ్డీ వ్యాపారం చేస్తుండేవాడు ఫైనాన్స్ వ్యాపారంలో నష్టాలు రావడం వల్ల మనస్థాపానికి గురై తన సొంత ఇంటిలో పెంట్ హౌస్ లో అందరూ పడుకున్నాక ఉరి వేసుకో గా భార్య పిల్లలు ఇరుగుపొరుగు వారిని పిలువగా ఎంజిఎం దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారన్నారు. మృతుని భార్య వాని, కూతుర్లు చారని,హారని కాగా భార్య వాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఏనుమాముల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పులి రమేష్,ఎస్సై శ్రీకాంత్ లు తెలిపారు.



# బిజెపి ఇంటింటి ప్రచారం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**




బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని 36వ బూతు లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరా చారి మాట్లాడుతూ నరేంద్రమోదీని మరోసారి పీఎంను చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపించి ప్రధానమంత్రికి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజలు బీజేపీకి ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్కూరు బిక్షపతి కొమ్ము యాదయ్య సిందం లింగయ్య సుర్వి హరిబాబు చిన్నపాక స్వామి కట్కూరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# నాటో ఉన్మాదానికి ఉక్రెయిన్ బలి




ఇజ్రాయిల్‌పై ఇరాన్ జరిపిన ప్రతిదాడి పశ్చిమ దేశాలకు కొత్త సమస్య, ఒత్తిడిని ముందుకు తెచ్చింది. ఇజ్రాయిల్ మాదిరి తమకు గగనతల దాడుల నుంచి రక్షణ ఛత్రాన్ని ఎందుకు కల్పించరంటూ నాటో కూటమి దేశాలను ఉక్రెయిన్ ప్రశ్నిస్తోంది. ఒక టీవీతో మాట్లాడుతూ జెలెన్‌స్కీ ఇదే అంశాన్ని ముందుకు తెచ్చాడు. రష్యా ప్రారంభించిన సైనిక చర్య 785వ రోజుకు చేరింది. తన సరిహద్దుకు సమీపంలో ఉన్న చెర్నిహివ్ పట్టణంపై రష్యా ప్రయోగించిన మూడు క్షిపణులు 17 మంది ప్రాణాలు తీశాయి. మాకు అవసరమైనన్ని ఆయుధాలు సరఫరా చేయకపోతే మేమెలా ప్రతిఘటించాలి అంటూ పశ్చిమ దేశాల పావుగా మారిన జెలెన్‌స్కీ ఆర్తనాదాలు చేస్తున్నాడు. క్షిపణి దాడుల నుంచి రక్షణకు చర్యలు తీసుకోవాలని నాటో అధిపతి స్టోల్టెన్‌బర్గ్ కోరటం, సిద్ధం సుమతీ అన్నట్లుగా మరిన్ని పేట్రియాట్ క్షిపణి నిరోధక వ్యవస్థలను తరలించాలని జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షఉల్జ్ ప్రకటించాడు.

రష్యా హైపర్‌సోనిక్ క్షిపణులను అడ్డుకొనేందుకు తమ దగ్గర ప్రస్తుతం ఒకే ఒక్క పేట్రియాట్ ఉందని, మరో ఏడు కావాలని బ్రసెల్స్‌లో సమావేశమైన ఐరోపా సమాఖ్య నేతలను జెలెన్‌స్కీ కోరాడు. తమకు తగినన్ని ఆయుధాలు అందచేసి ఉంటే చెర్నిహివ్ మీద రష్యా దాడిని ఎదుర్కొని ఉండేవారమన్నాడు. ఇజ్రాయిల్‌కు మిత్రదేశాల అండతో పాటు రక్షణ చత్రం ఉన్నకారణంగానే ఇరాన్ దాడులను జయప్రదంగా ఎదుర్కొన్నదని లేనట్లయితే రక్తం పారేదని, అదే మాదిరి తమకూ ఇతర దేశాల రక్షణ అవసరమని, లేని కారణంగా రష్యా దాడులను నివారించలేకపోతున్నామని జెలెన్‌స్కీ చెబుతున్నాడు. జెలెన్‌స్కీ సభ్య దేశం కాకున్నప్పటికీ నాటో దేశాలు రక్షిస్తున్నాయని, దాన్నే తమకూ ఎందుకు వర్తింప చేయరని ప్రశ్నించాడు. అమెరికా సాయం వెంటనే విడుదల చేయకపోతే తాము గెలిచే అవకాశం లేదన్నాడు. రష్యా దగ్గర పది ఫిరంగి గుండ్లు ఉంటే తమ దగ్గర ఒకటే ఉన్న కారణంగా వారు తమను వెనక్కు కొడుతున్నారని చెప్పాడు.

కందకాల్లో ఉన్న తమ మిలిటరీని వెలుపలికి రప్పించేందుకు టియర్‌గ్యాస్ వంటి వాటిని రష్యా పంపుతున్నదని ఉక్రెయిన్ కొత్తగా ఆరోపించింది. రష్యా డ్రోన్లన్నింటినీ కూల్చివేస్తున్నట్లు ఇంతకాలం చెబుతున్న అధికారులు తమ సైనికులు ఉన్న కందకాలపై డ్రోన్లతో గ్యాస్ బాంబులు వేస్తున్నట్లు చెప్పటం విశేషం. పశ్చిమ దేశాల జీవాయుధ ప్రయోగశాలలు ఉక్రెయిన్‌లో ఉన్నట్లు, రసాయనిక ఆయుధాలను ఉపయోగిస్తున్నట్లు రష్యా చెబుతున్న సంగతి తెలిసిందే. గాజాలో ఆసుపత్రులు, నిరాశ్రయులు తల దాచుకున్న సహాయ శిబిరాల మీద ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను సమర్థిస్తున్న ఉక్రెయిన్ మరోవైపు రష్యన్ దాడుల్లో తమ ఆసుపత్రులు, పౌరుల మౌలిక సదుపాయాలు దెబ్బ తింటున్నట్లు ఆరోపిస్తున్నది. రెండు సంవత్సరాలు దాటిన సైనిక చర్యలో ఇప్పటి వరకు 18 శాతం ఉక్రెయిన్ ప్రాంతాలను (స్వాతంత్ర్యం ప్రకటించుకున్న రెండు ప్రాంతాలతో సహా) రష్యా అదుపులో ఉన్నట్లు చెబుతున్నారు. తాజాగా మరిన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకొనేందుకు ముందుకు పోతుండగా జెలెన్‌స్కీ మరిన్ని ఆయుధాలు కావాలని కోరుతున్నాడు. ఎన్ని ఆయుధాలు ఇచ్చినా ఎంతగా ప్రచారం చేసినా ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను బట్టి ఉక్రెయిన్‌కు ఒరిగేదేమీ లేదని తేలింది. రష్యాను ఎదుర్కొనే సత్తా లేదని ఎరిగినప్పటికీ జెలెన్‌స్కీ ఎందుకు ఇంకా పశ్చిమ దేశాల సాయం కోసం పాకులాడుతున్నాడు. రెండేళ్లుగా సాధించలేనిది మరో రెండేళ్లు ఆయుధాలు ఇచ్చినా సాధించగలడా అన్న ప్రశ్నలు ఎవరికైనా తలెత్తటం సహజం. అయినా అతడలా ప్రవర్తిస్తున్నాడంటే పశ్చిమ దేశాల చేతిలో బందీగా మారినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. రష్యాకు వ్యతిరేకంగా ఆయుధాలను మోహరించం, దాని సార్వభౌమత్వానికి ఎలాంటి ముప్పు తలపెట్టం అనే ఒక్క మాట నాటో నోటి నుంచి వస్తే తక్షణమే దాడులు ఆగుతాయని తెలుసు. అయినప్పటికీ అదేమీ తెలియనట్లు ఆయుధాలిస్తాం, కొట్టండి, చావండి అన్నట్లుగా జర్మనీ స్పందన ఉంది. పార్లమెంటు ఉభయ సభలు ఉక్రెయిన్‌కు ప్రకటించిన సాయానికి ఆమోద ముద్ర వేస్తే వెంటనే సంతకం చేస్తానని, ఇరాన్ లేదా రష్యా ఎట్టి పరిస్థితిలోనూ విజయం సాధించకూడదని ప్రపంచానికి సంకేతం పంపాలని జోబైడెన్ రిపబ్లికన్లను కోరాడు. ఇది యుద్ధోన్మాదం తప్ప మరొకటి కాదు. ఉక్రెయిన్‌ను మరింత నాశనం చేసేందుకే పూనుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

# ఇన్ఫోసిస్‌లో తగ్గిన 26వేల మంది ఉద్యోగులు

## క్యూ4లో రూ.7,969 కోట్ల లాభాలు




బెంగళూరు :

దేశంలోనే రెండో అతిపెద్ద ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 30 శాతం వృద్ధితో రూ.7,969 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.6,128 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.37,441 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో 1.3 శాతం పెరిగి రూ.37,923 కోట్లకు చేరింది. రెవెన్యూ, లాభాలు భారీగా పెరిగినప్పటికీ.. వరుసగా ఐదో త్రైమాసికంలోనూ నియామకాలు పడిపోవడం గమనార్హం. 2023 మార్చి ముగింపు నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,43,234గా ఉండగా.. క్రితం ఆర్థిక సంవత్సరంలో 7.5 శాతం లేదా నికరంగా 25,994 మంది తగ్గడంతో మొత్తం మానవ వనరుల సంఖ్య 3,17,240కి పరిమితమయ్యింది. గడిచిన 23 ఏళ్లలో ఇంత భారీగా ఉద్యోగాలు తగ్గడం ఇదే తొలిసారి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తమ రెవెన్యూలో ఒక శాతం నుంచి మూడు శాతం వరకూ వృద్ధి ఉండొచ్చని ఆ కంపెనీ అంచనా వేసింది.

# ధనుక నుంచి 'లానెవో' పురుగుమందు

హైదరాబాద్ :

ప్రముఖ వ్యవసాయ రసాయనాల కంపెనీ ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ కొత్తగా బయో ఎరువు 'మైకోర్ సూపర్'తో పాటు శక్తివ ంతమైన పురుగుమందు 'లానెవో'ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఈ రెండు ఉత్పత్తులు వ్యవసాయంలో పంటల రక్షణ, దిగుబడి పెంపుదలలో విప్లవాత్మక మార్పులకు రూపకల్పన చేస్తాయని ఆ కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. బయో-ఎరువు 'మైకోర్ సూపర్', వ్యవసాయంలో పంటల రక్షణ మరియు దిగుబడి పెంపుదలలో విప్లవాత్మక మార్పులకు రూపకల్పన చేసింది. ధనుకా యొక్క క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తున్నట్లు ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్‌లోని అలయన్సెస్, సప్లై చైన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్ష్ ధనుక తెలిపారు.




# ఇన్‌స్టామార్ట్‌తో స్విగ్గీమాల్ అనుసంధానం




న్యూఢిల్లీ :

క్విక్ కామర్స్ సంస్థ ఇన్‌స్టామార్ట్‌ను స్విగ్గీమాల్‌తో అనుసంధానం చేసినట్లు స్విగ్గీ వెల్లడించింది. ఇన్‌స్టామార్ట్ వ్యాపారాన్ని మరింత విస్తరించాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు నిత్యావసర సరకుల డెలివరీకే పరిమితమైన ఇన్‌స్టామార్ట్ ఇకపై దుస్తులు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, స్టేషనరీ తదితర 35 రకాల వస్తువులను అందించనున్నామని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ హెడ్ ఫణి కిషన్ తెలిపారు. ఇందులో బుక్ చేసిన ఉత్పత్తులను గంటలోనే డెలివరీ చేయడం దీని ప్రత్యేకత.

# గూగుల్‌లో నిరసనగళం

## ఇజ్రాయిల్ ప్రాజెక్టుపై ఆందోళన

## 28 మంది ఉద్యోగులపై వేటు

## త్వరలో భారీగా ఉద్వాసనలు..!

న్యూయార్క్ :


ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య యుద్ధ ఆందోళనలు తుదకు కార్పొరేట్ సంస్థలను తాకాయి. ఈ అంశంలో ఏకంగా టెక్ దిగ్గజం గూగుల్ ప్రాజెక్టుపై ఆ సంస్థ ఉద్యోగులే నిరసనగళం ఎత్తారు. గూగుల్ ఉద్యోగులు కంపెనీ క్లౌడ్ సిఇఒనే ఎదురించడం విశేషం. ఇజ్రాయిల్‌తో క్లౌడ్ కంప్యూటింగ్ కాంట్రాక్ట్ ప్రాజెక్ట్ నింబస్‌ను వ్యతిరేకిస్తూ సిబ్బంది ఆందోళన చేపట్టారు. ఈ కాంట్రాక్ట్‌కు వ్యతిరేకంగా ఉద్యోగులు ఇటీవల న్యూయార్క్, సన్నీవేల్‌లోని రెండు గూగుల్ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు. అంతకుముందు మంగళవారం గూగుల్ క్లౌడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) థామస్ కురియన్ కార్యాలయాన్ని 8 గంటల పాటు ముట్టడించి అక్కడి నుంచి కదిలేందుకు నిరాకరించారు. ఏకంగా రూ.10వేల కోట్ల ప్రాజెక్ట్‌ను ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఇజ్రాయెల్‌తో కంపెనీ చేసుకున్న ఒప్పందాలను వెంటనే నిలిపేయాలని కోరారు. నిరసనకు దిగిన ఉద్యోగులను ఆ కంపెనీ అరెస్ట్ చేయించింది. అనంతరం 28 మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. అమెరికా దన్నుతో ఇతర దేశాలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా పోరటం చేయడం టెక్ కార్పొరేట్ చరిత్రలోనే విశేషం. ఆందోళనలో పాల్గొన్న ఉద్యోగులను అడ్మినిస్ట్రేటివ్ లీవ్‌లో ఉంచినట్లు కంపెనీ తెలిపింది. అయినా అక్కడి నుంచి ఏమాత్రం నిరసన విరమించుకోకపోవడంతో 28 మందిపై వేటు వేసినట్లు ప్రకటించింది. ఇజ్రాయెల్ ప్రభుత్వంతో గతంలో గూగుల్ క్లౌడ్ కంప్యూటింగ్ 1.2 బిలియన్ డాలర్ల ప్రాజెక్ట్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగుల ప్రధాన డిమాండ్.

### మళ్లీ తొలగింపులు షురూ..

పొదుపు చర్యలు, కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా గూగుల్ మరోసారి భారీగా ఉద్యోగులను తొలగించనుందని రిపోర్టులు వచ్చాయి. ఈ విషయాన్ని కంపెనీ సిఎఫ్ఒ రాసిన అంతర్గత లేఖలో పేర్కొన్నారు. "కృత్రిమ మేధ (ఎఐ) వల్ల టెక్ రంగంలో మార్పులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కఠిన నిర్ణయాలూ తీసుకోవాల్సి వస్తోంది. మన ప్రాధాన్యాలు ఏంటో గుర్తించి వాటిపై దృష్టి పెట్టాలి. ఈ క్రమంలోనే ఫలితంగా నైపుణ్యం కొరవడిన కొంతమంది సిబ్బందిని బయటకు పంపాల్సి వస్తోంది." అని సిఎఫ్ఒ తెలిపారు. కాగా.. ఎంత మందిని తొలగిస్తున్నారు?, ఎంత మందిని బదిలీ చేసేది వెల్లడించలేదు.

### తోషిబాలో 5వేల మందిపై వేటు

పొదుపు చర్యల్లో భాగంగా జపాన్‌కు చెందిన తోషిబా 5వేల పైగా ఉద్యోగులపై వేటు వేయనుందని నిక్కీ నివేదించింది. ఇది సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో పది శాతానికి సమానం కావడం ఆందోళన కలిగించే అంశం. టోక్యోకు చెందిన ఈ సంస్థ నాన్‌కోర్ వ్యాపారాలను తగ్గించడం ద్వారా తన కార్యకలాపాలను క్రమబద్ధీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిక్కీ నివేదించింది.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

బిజినెస్..

# పిబి పార్ట్‌నర్స్ 'ఫ్యూచర్ రెడీ విజన్' ఆవిష్కరణ

pbp

గూర్‌గావ్ :

పాలసీబజార్‌లో భాగమైన పిబి పార్ట్‌నర్స్ తన వార్షిక సమావేశం శపత్ 3.0ను విజయవంతంగా ముగించినట్లు తెలిపింది. గూర్‌గావ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తమ ఫ్యూచర్ రెడీ విజన్‌ను ఆవిష్కరించినట్లు పేర్కొంది. కొత్త ఆర్థిక సంవత్సరంలో బీమా రంగంలో ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతి, ఆర్థిక చేరికలను పెంపొందించేందుకు పిబి పార్ట్‌నర్స్ తన ఏజెంట్ భాగస్వాములతో చర్చించినట్లు వెల్లడించింది.

# ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ నుంచి ఎన్‌సిఎంసి డెబిట్ కార్డులు

న్యూఢిల్లీ :

ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ కొత్తగా ఈకో ఫ్రెండ్లీ నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్స్ (ఎన్‌సిఎంసి) ఆధారిత డెబిట్, ప్రీపెయిడ్ కార్డులను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఎన్‌పిసిఐ భాగస్వామ్యంతో వీటిని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. డెబిట్ కార్డులను తమ ఖాతాదారులకు, ప్రీపెయిడ్ కార్డులను వాలెట్ కస్టమర్లకు అందించనున్నట్లు పేర్కొంది.



# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేరస్తుడిని అరెస్ట్ చేసిన జిల్లా పోలీసులు

## లిసుమారు రూ 16.24 లక్షల 20 తులాల

## 3 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దేవరకొండ రాంబాబు పూల వ్యాపారం చేస్తున్న అతను విజయవాడ ఎఫెఫ్ 6, %జ%-బ్లాక్, బొంబాయి కాలనీనివసిస్తూ మిర్యాలగూడ-1 టౌన్ పరిదిలో గల శ్రీ మౌర చంద్ర శేఖర్ ఊరికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో 50 వేల రూపాయలు దొంగలించినారని ఇచ్చిన పిర్యదు మేర నేర పరిశోదనలో భాగముగాజిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా పెట్టి ఈ నెల 19 ఉదయం సుమారు 7.30 గంటలకు ఎస్ఐ ఎం.రవికుమార్ ఈదులగుడ చౌరస్తా వద్ద వాహన తనిఖీ చేస్తుండగా, నేరస్తుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అతనిని పిలిచి విచారించగా, అతను శ్రీ మౌర చంద్ర శేఖర్ ఇంట్లో తాను చేసిన దొంగతనముతో పాటు ఈ క్రింది నేరాలను ఒప్పుకున్నాడని తెలిపారు. జనవరి 30న మిర్యాలగూడ లోని కృష్ణ కాలనీలో జరిగిన దొంగతనము - 457, 380 ఐపీసీ అఫ్ పీఎస్ మిర్యాలగూడ రూరల్ ఫిబ్రవరి 9న (అర్ధరాత్రి). గుడివాడలోని సత్యనారాయణ పురం సాయిరామ్ అపార్ట్మెంట్స్ లో జరిగిన దొంగతనము, 5457, 380 ఐపీసీ ఆఫ్ గుడివాడ పోలీస్ స్టేషన్. క్రిష్ణా జిల్లా.ఎ నెల 18న బాపులపాడు (%ఎ) ఒ% (ఎం) లో ఒక తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనము 457, 380 ఐపీసీ హనుమాన్ జంక్షన్ పీఎస్. న తుంగపహాడ్, 380ఆఫ్ మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ 26న విద్యానగర్లో తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం, పీఎస్ కల్వకుర్తి 380 %ఈ నెల 29న మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ వద్ద తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం 26న తుంగపహాడ్ గ్రా. మిర్యాలగూడ రూరల్ లో తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం ఎస్ 457, 380 ఐపీసీ ఆఫ్ మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ఏప్రిల్ 26న కల్వకుర్తి (ఎం)విద్యానగర్లో తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం పీఎస్ కల్వకుర్తి 380 ఐపీసీ . మార్చి 29న మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ వద్ద తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం 380 ఐపీసీ మిర్యాలగూడ-%ఏప్రిల్ 10న విద్యానగర్ కాలనీ, మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు. తాళము వేసిన ఇంట్లో జరిగిన దొంగతనం 457, 380 ఐపీసీ %శట% పీఎస్ మిర్యాలగూడ -టౌన్ .పై నేరస్తుడు గతములో రెండు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో దొంగతనం చేసి, జైల్ జీవతము గడిపినాడన్నారు, చివరగా గుంటూరు సీసీఎస్ వారు అతను చేసిన దొంగతనాలకు గాను పట్టుబడి చేసి జైలుకు పంపగా, ఒక సంవత్సరం గుంటూరు జైల్లో గడిపి గత జనవరి చివరి వారంలో బయటకు వచ్చినాడు. మరలా తన అవసరాల నిమిత్తం దొంగతనాలు చేయుట మొదలు పెట్టగా శుక్రవారం అరెస్ట్ చేశారు.జిల్లాలో దొంగతనాల నియంత్రణ చర్యలపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు పటిష్ఠ నిఘా.....జిల్లా ఎస్పిజిల్లాలో దొంగలను పట్టుకొనుటకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలు ఈ విషయంలో జాగ్రత్తలు తెలిపారు. ప్రజలు ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో, షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకావాలని ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలికలపై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో, షాపులలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత జైలు నుండి విడుదల అయిన నిందితుల పైన జెఆర్ఎంఎస్ (జైల్ రీలిజింగ్ మానిటరీ సిస్టమ్) ద్వారా ప్రతీ నేరస్తుని కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైన అనుమానిత వ్యక్తులు తమ పరిసరాలలో కనిపిస్తే డయల్ 100 గానీ సంబంధిత పోలీసు స్టేషన్ పిర్యాదు ఇవ్వగలరన్నారు.కేసును మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ జి.సుధాకర్, ఎస్ఐ ఎం.రవి కుమార్ ,ఫింగర్ ప్రింట్స్ ఎఎస్ఐ శివ, కానిస్టేబుళ్లు ఎస్. వెంకటేశ్వర్లు, ఎన్.శ్రీను, పి. నాగరాజు, ఐటీ కోర్ మధులను జిల్లా ఎస్పి అభినందించినారు .

# అదేబాటలో వైరా మాజీ ఎమ్మెల్యే

## బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన రాములు నాయక్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీని నేతల రాజీనామాలు వెంటాడుతున్నాయి. తాజాగా వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మాజీ సీఎం కేసీఆర్‌కు పంపించారు. కాగా ఆయన రేపు బీజేపీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల నుంచే అలక.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా టికెట్ ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనకే ఇస్తారని ఎన్నో ఆశలు పెట్టుకున్న రాములు నాయక్ కు ఎదురుదెబ్బ తగిలింది. తనకు కాకుండా బానోతు మదన్ లాల్ కు కేసీఆర్ టికెట్ కేటాయించారు. కాగా తనకు కాకుండా వేరే అతనికి టికెట్ కేటాయించడంపై అసంతృప్తిగా ఉన్న రాములు నాయక్ ఆరోజు నుంచే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. వైరాలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడానికి రాములు నాయక్ కూడా ఒక కారణం అని అక్కడ టాక్ కూడా నడిచింది. పార్టీ అసంతృప్తిగా ఉన్న రాములు తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో తాజాగా ఆ పార్టీకి రాజీనామా చేశారు. కాషాయ సైన్యంలో సైనికుడు అయ్యేందుకు బీజేపీలో ఆయన చేరనున్నట్లు తెలుస్తోంది. రాములునాయక్ పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా రిటైర్డ్ అయినా తరువాత కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చాడు. ఆయన 2014లో వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించాడు, కానీ ఆ ఎన్నికల్లో మహాకూటమి ఒప్పందంలో భాగంగా వైరా నియోజకవర్గాన్ని సీపీఐ కి కేటాయించడంతో నిరాశ చెందాడు. ఆయన తరువాత నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. రాములునాయక్ 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించిన మరోసారి పొత్తుల్లో భాగంగా సీపీఐ కే కేటాయించడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి బానోతు మదన్ లాల్ పై 2,013 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి అసెంబ్లీలోకి అడుగు పెట్టాడు. లావుడ్య రాములు నాయక్ 15 డిసెంబర్ 2018లో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరాడు.

## సంతానం కోసం గరుడప్రసాద వితరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయం వైపు వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. గరుడ ప్రసాద వితరణపై విస్తృత ప్రచారం నేపథ్యంలో చిలుకూరు బాలాజీ ఆలయానికి భారీగా భక్తులు పోటెత్తారు. మాసబ్‌ట్యాంక్ నుంచి మెహదీపట్నం, నానల్ నగర్, లంగర్‌హౌస్, సన్‌సిటీ, అప్పా జంక్షన్ మీదుగా చిలుకూరు ఆలయం వరకు 10 కి.మీ పైగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. భక్తులు వాహనాల్లో రావడంతో చిలుకూరు బాలాజీ ఆలయం వైపు వెళ్లే మార్గంలో శుక్రవారం ఉదయం భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. సంతానం లేని వారికి గరుడ ప్రసాదం వితరణపై ప్రచారం నేపథ్యంలో ఉదయం నుంచే భారీగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ క్రమంలో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా.. వాహనాదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలిలోని ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు కూడా వాహనాలతో నిండిపోయింది.

# ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

## జూన్9న రాహుల్ ప్రధాని కావడం తథ్యం

## కెసిఆర్, మోడీ తెలంగాణను దోచుకున్నారు

## మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఇచ్చి తీరుతాం

## తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్‌దే ప్రభుత్వం

## కెసిఆర్ ఆటలు ఇక సాగనీయం అన్న రేవంత్




**మహబూబాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా అవసరమన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఆగస్ట్ 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అలాగే 500 రూపాయల బోనస్‌తో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఇచ్చన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశామని అన్నారు. మీరు ఓటేస్తే కాంగ్రెస్ ఎంపిగా బలరామ్ నాయక్ గెలిచి రాహుల్ ప్రధానిగా అయ్యేందుకు తోడ్పడుతాడని అన్నారు. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి ప్రకటించిన హామీలను భాజపా సర్కారు నెరవేర్చలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోదీ.. లాతూర్‌కు తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాళ్లను లాత్ తన్నాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కేడీని బండకేసి కొట్టారని, ఈ ఎన్నికల్లో మోడీని కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుందని, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అన్నారు. మానుకోటలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీని కూడా గద్దె దించాలి. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీకి దిల్లీలో మోదీ సహకరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా మోదీ చూస్తూ కూర్చున్నారు. అధికారంలోకి వచ్చిన పదేళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించింది. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారు. రాష్ట్ర ఏర్పాటు చెల్లదని పార్లమెంట్ సాక్షిగా అన్నారు. రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించిన భాజపాకి ఎందుకు ఓటు వేయాలన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.. మేడారం జాతరకు రూ.3 కోట్లు మాత్రమే ఇచ్చింది. భారాస-భాజపా కుమ్మక్కయ్యాయి. కవిత బెయిల్ కోసం మోదీతో కేసీఆర్ చేతులు కలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లదగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. 42 ఎంపీ సీట్లు ఉన్న తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే.. ఏపీలో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారు. కొన్ని నెలలపాటు మణిపుర్ మండిపోతుంటే మోదీ అటువైపు కూడా వెళ్లలేదు. రాహుల్ మాత్రం మణిపుర్ వెళ్లి అందరితో మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ.. ఖర్చులు మాత్రమే రెట్టింపు చేశారని సీఎం విమర్శించారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజాపాలన అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు సీతక్క, పొంగులేటి, తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టిన బిఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లోనూ బొందపెట్టాలన్నారు. వరంగల్ కారం రుచి కెసిఆర్‌కు చూపాలని పొంగులేటి అన్నారు.

# జే..గన్ రెడ్డిని ఇంటికి పంపాల్సిందే

## ఎపిలో వచ్చేది కూటమి ప్రభుత్వమే

## కేంద్రం అండతో ఎపిని అభివృద్ధి చేద్దాం

## రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిన జగన్

## అన్ని వర్గాలను మోసం చేసిన ఘనుడు జగన్

## కర్నూలు జిల్లా ఆలూరు సభలో చంద్రబాబు విమర్శలు

**కర్నూలు, అక్షిత ప్రతినిధి :**

ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అవినీతి చక్రవర్తి జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రాబోతోందని, ఎపికి పట్టిన పీడ విరగడ అవుతుందని అన్నారు. కర్నూలు జిల్లా ఆలూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏబీసీడీ వర్గీకరణ తెచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్న జగన్..రూ.13లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చి, ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. తెచ్చారా? అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే.. స్థానిక సంస్థలకు ప్రాధాన్యమిస్తామని, గ్రామాల్లో సర్పంచ్‌లకే అధికారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని, కేంద్రం సహకారం కూడా రాష్ట్రానికి అవసరమన్నారు. 'వైకాపా పాలనలో ప్రజల ఆదాయం పెరిగిందా? విద్యపై పెట్టిన ఖర్చు ఎంత? వచ్చిన ఫలితాలేంటి? వైకాపా నేతలు దోచింది ఎంత? దాదుచుకున్నది ఎంత? రాష్ట్రంలోనే అత్యంత ధనికుడు జగన్. ఇష్టానుసారం భూములు దోచుకున్నారు. జగన్ చేసే పనులకు.. చెప్పే మాటలకు పొంతన ఉందా? రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు. ఒక్క పరిశ్రమ తెచ్చారా? ఒక్క ఉద్యోగం ఇచ్చారా? ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా పేదల ఆరోగ్యాలతో ఆడుకునే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు మండిపడ్డారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో రాష్ట్ర ప్రజలు గెలిపించబోతున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఎంపీటీసీని ఎంపీగా గెలిపించబోతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర మార్చే కీలక తరుణమిది. ఏపీ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలు ఇవి. ఆలూరు అదరగొట్టింది.. కర్నూలు సై అంటూ కాలు దువ్వింది. వైసీపీని చిత్తుగా ఓడించడం కూటమికే సాధ్యం. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే. కేంద్ర సహకారం కూడా ఏపీకి అవసరం. సాధారణ కార్యకర్తకు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఘనత టీడీపీదే. ఎంపీటీసీని ఎంపీగా నిలబెట్టి గెలిపించబోతున్నాం. టీడీపీ అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు అన్నారు. జగన్ పేరు మార్చి.. జే..గన్ రెడ్డిగా నామకరణం చేస్తున్నాను' అని చంద్రబాబు అన్నారు. అధికారం ఇస్తే అన్ని రంగాలను, వ్యవస్థలను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. అధికారం ఇస్తే బాధ్యతగా ఉండాలని, జగన్‌రెడ్డి మాత్రం అహంకారంతో విర్రవీగుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ అప్పులకుప్పగా మారిందని, రాష్ట్రంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాయలసీమకు ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని విమర్శలు గుప్పించారు.



# ఎవరు ఎవరితో టచ్‌లో ఉన్నారో తేలుతుంది

ఓపిక పడితే అన్నీ బయటకు వస్తాయి

కాంగ్రెస్‌లో అంతా తోపులేనని, ..ఏమీ చేయలేరని వ్యాఖ్య

బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో మోడీకి నిద్ర పట్టడం లేదు

కెసిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జగ్గారెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:కెసిఆర్ బయటకు వస్తే మా అస్త్రాలు మేం బయటికి తీస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కెసిఆర్ ఏం చేసినా ఈ ప్రభుత్వానికి ఏమీ కాదన్నారు. బిఆర్ఎస్ లో ముగ్గురు, బజెపిలో ఇద్దరు మాత్రమే లీడర్లని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో లీడర్లకు కొదవ లేదన్నారు. కేసీఆర్ కామెంట్లపై జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ బయటకు వస్తే తమ అస్త్రాలు తాము బయటకి తీస్తామన్నారు. రేవంత్ రెడ్డి తోపు, భట్టి విక్రమార్క ఇంకో రకం తోపు, ఉత్తమ్ బ్రిలియంట్, కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ తోపే.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రేణుక చౌదరి, జీవన్ రెడ్డి, వీహెచ్ తోపులు... పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తోపులేనని అన్నారు. కాంగ్రెస్‌లో అందరూ తోపులేనని చెప్పారు. కేసీఆర్ ఏం చేసినా తమకు ఏం కాదన్నారు. బీఆర్ఎస్‌లో ముగ్గురు, బీజేపీలో ఇద్దరు మాత్రమే లీడర్లని చెప్పారు. కాంగ్రెస్‌లో లీడర్లకు కొదవ లేదన్నారు. తాము పాండవులమని.. విజయం తమవైపే ఉంటుందని చెప్పారు.బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో ప్రధాని మోడీ, అమిత్ షాకు నిద్ర పట్టడంలేదన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చేసిన వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కెసిఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెప్తామని వెల్లడించారు. ఎవరి ఎమ్మెల్యేలు ఎవరితో టచ్ లో ఉన్నారో త్వరలో తెలుస్తోందన్నారు. బీజేపీ నేతలు తాము దేశభక్తులమంటూ డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలైన దేశభక్తులు రాహుల్ గాంధీ కుటుంబమేనని చెప్పారు. రాహుల్ గాంధీకి డబ్బా కొట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. డూప్లికేట్ బీజేపీ నేతలు డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు గ్రాఫిక్స్ హీరోలని సెటైర్లు గుప్పించారు. ఇప్పుడు వస్తున్న సినిమాల్లో పస లేదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంపై ఏఐసీసీకి పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. కేసీఆర్ ఏం మాట్లాడినా తమ వ్యూహం తమకు ఉందన్నారు. తాము చాలా అలెర్ట్‌గా ఉన్నామన్నారు. కేసీఆర్ మైండ్ గేమ్ ఆడుతున్నాడని.. ఆయన మాటలని ప్రజలు సీరియస్ గా తీసుకోవడం లేదని చెప్పారు. తమకు ఎప్పటికప్పుడు సమాచారం వస్తుందన్నారు.÷ శివంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని చెప్పారు. కేసీఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెబుతామని మండలించారు. తమ ఎమ్మెల్యేలు కేసీఆర్‌కి టచ్‌లో ఉన్నారా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారా అనేది ఎంపీ ఎన్నికలు అయ్యాక తెలుస్తుందన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని కేసీఆర్ ఏ ఆలోచనతో అన్నారో ఆయనకే తెలియాలన్నారు. కేసీఆర్ ఏం చేసినా దాన్ని ఎలా తిప్పికొట్టాలో తమకు తెలుసునని జగ్గారెడ్డి అన్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే

అందుకే బిఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారు

కేంద్రంలో వచ్చేది మళ్లీ మోడీ ప్రభుత్వమే

ఖమ్మం ఎన్నికల ర్యాలీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్

ఖమ్మం,అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. మోదీ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది తెలంగాణ బీజేపీ. జాతీయ పెద్దలతో ఎన్నికల ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగానే ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రోడ్‌షోలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం, అభివృద్ధి కోసం ప్రజలు ఆశించారని.. బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారన్నారు. బిజెపి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని అన్నారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ లాంటి కీలకమైన నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అయోధ్యలో రామ మందిరం ఏర్పాటు చేశామని చెప్పారు. త్రిపుల్ తలాక్ ఎత్తేశామని... మహిళలకు గౌరవం ఉండాలని చట్టాలు చేశామన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉమ్మడి పౌర చట్టం తీసుకుని వస్తామని హామీ ఇచ్చారు. మళ్ళీ మోదీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ పేదరికం పోగడుతాం అన్నారని... దేశంలో పేదరికం పెరిగిందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదరికం పోయిందని అన్నారు. ప్రపంచ దేశాలు భారత్ ఏం చేయబోతుందని చూస్తున్నాయని... అంతటి గౌరవాన్ని మోది హయాంలో వచ్చిందని వెల్లడించారు. ఆర్థిక స్థితిలో 11వ స్థానం నుంచి ఇప్పుడు 5 వ స్థానంలో ఉందన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఉక్రెయిన్, రష్యా యుద్ధం జరుగుతోందని... మోదీఅక్కడి తెలుగు వారిని కాపాడారన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో 70 సంవత్సరాలు దాటిన వారికి 5లక్షల రూపాయల ఉచిత వైద్యం అందించామన్నారు. బీజేపీని గెలిపించాలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు.

# ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన

నామినేషన్ దాఖలు చేసిన పురందేశ్వరి

కేంద్రమంత్రి వికె సింగ్ హాజరు

రాజమండ్రి, అక్షిత ప్రతినిధి :

ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన అవసరమని బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శుక్రవారం నాడు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. పురంధేశ్వరి నివాసం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు వీకే సింగ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, ఎన్డీయే కూటమి అభ్యర్థులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ... మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలు తన నామినేషన్ ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారని చెప్పారు. సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకుని మూడు పార్టీల క్యాడర్‌ను ఎన్నికల్లో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. ఏపీలో ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. ఏపీలో కొత్త పరిశ్రమలు రావటం లేదని చెప్పారు. మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు, ఎస్సీలకు సీఎం జగన్ రెడ్డి అన్యాయం చేశారని విరుచుకుపడ్డారు. దళిత డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును జగన్ పక్కన కూర్చోబెట్టుకుంటున్నారని మండిపడ్డారు.

# నామినేషన్లు వేసిన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు







రాజమండ్రిలో పురందేశ్వరి..కుప్పంలో భువనేశ్వరి

హిందూపురంలో నటుడు బాలకృష్ణ నామినేషన్లు

బాలయ్య ఆస్తి విలువ 81.63 కోట్లుగా ప్రకటన

అందులో 9 కోట్ల 9లక్షల 22వేల అప్పు ఉన్నట్లు అఫిడవిట్

అమరావతి, అక్షిత ప్రతినిధి :

ఎపిలో ఒకేరోజు ముగ్గురు కుటుంబ సభ్యులు నామినేషన్లు వేశారు. టిడిపి నుంచి చందరబాబు పక్షాన ఆయన భార్య భువనేశ్వరి కుప్పంలో నామినేషన్ దాఖలు చేశారు. హిందూపురంలోఆమె అన్న బాలకృష్ణ కూడా శుక్రవారం నామినేషన్ వేశారు. ఇకపోతే రాజమండ్రిలో వీరి పెద్దక్క పురంధేశ్వరి బిజెపి అబ్యర్థిగా నామినేషన్ వేశారు. మంగళగిరిలో లోకేశ్ నామినేషన్ వేస్తారు. హిందూపురంలోబాలకృష్ణ తన సతీమణి వసుంధరతో కలిసి హిందూపురం ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కు వేస్తున్న సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. నామినేషన్ పత్రాల్లో ఆయన తన ఆస్తులు, అప్పుల వివరాలను అఫిడవిట్ లో చూపించారు. దీని ప్రకారం బాలకృష్ణ ఆస్తుల విలువ రూ.81.63 కోట్లు కాగా, ఆయన భార్య వసుంధర ఆస్తుల విలువ రూ.140 కోట్ల 38 లక్షల 83 వేలుగా ఉంది. ఆయన కుమారుడు మోక్షజ్ఞ ఆస్తుల విలువ రూ.58 కోట్ల 63 లక్షల 66 వేలుగా ఉంది. అటు, అప్పులకు సంబంధించి బాలకృష్ణకు రూ.9 కోట్లు 9 లక్షల 22 వేలు అప్పు ఉన్నట్లు అఫిడవిట్ లో పేర్కొన్నారు. ఆయన భార్య వసుంధర అప్పులు రూ.3 కోట్ల 83 లక్షల 89 వేలుగా చూపించారు. బాలకృష్ణ నామినేషన్ కు ముందు ఆయన సతీమణి వసుందర దేవితో కలిసి సెంటిమెంట్ గా ఉన్న సుగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన కారులో ఆర్వో కార్యాలయానికి చేరుకుని మధ్యాహ్నం 12:30 గంటలకు నామినేషన్ వేశారు. నామినేషన్ అనంతరం బాలకృష్ణ బయటకు రాగా నాయకులు ఆయన్ని పైకెత్తుకొని జై బాలయ్య జై జై బాలయ్య అని నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఇక్కడ ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో టీడీపీ అధినేత చంద్రబాబు తరఫున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ వేశారు. స్థానిక ప్రసన్న వరదరాజ స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ సమర్పించారు. అటు, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురంధేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే, కొండెపి టీడీపీ అభ్యర్థిగా డోలా బాలవీరాంజనేయ స్వామి, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాస్ (జనసేన), యర్రగొండపాలెంలో గూడూరు ఎరిక్సన్ (టీడీపీ), కావలిలో కావ్య కృష్ణారెడ్డి (టీడీపీ), విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గ్దదె రామ్మోహన్ (టీడీపీ) తరఫున ఆయన సతీమణి అనూరాధ, గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం నుంచి తెనాలి శ్రావణ్ కుమార్ (టీడీపీ), మంగళగిరి నుంచి వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య నామినేషన్ పత్రాలు సమర్పించారు. అలాగే, పాలకొల్లులో టీడీపీ అభ్యర్థి నిమ్మల రామానాయుడు సైకిల్ పై వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. రాజమండ్రిలో కేందరమంత్రి వికె సింగ్ , బిజెపి, కూటమి నేతలు వెంటరాగా పురంధేశ్వరి నామినేశన్ దాఖలు చేశారు.

# కేసుల భయంతో హోదా తాకట్టు

జగన్ తీరుపై షర్మిల మండిపాటు

కర్నూలు,అక్షిత ప్రతినిధి :

అధికారం రాక ముందు హోదా గురించి మాట్లాడిన జగన్.. ఆ తర్వాత విషయం మరచిపోయాడని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. బీజేపీ మెడలు వంచి హోదా తెస్తాం అని చెప్పాడని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్ పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. అధికారం రాగానే కేసుల భయంతో బీజేపీకి భయపడి ఒక్కసారి కూడా హోదా గురించి మాట్లాడలేదని మండిపడ్డారు. ఒకవేళ రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి 100 పరిశ్రమలు వచ్చేవని వివరించారు. ప్రత్యేక హోదా అనేది రాష్ట్రానికి సంజీవని అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఆదోని బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు.



# ప్రజల్లోకి రావడంతో ప్రత్యర్థుల్లో వణుకు

అందుకే వివేకా హత్యపై కోర్టులో కేసు

హైకోర్టులో సవాల్ చేస్తానని ప్రకటన

ఇంటింటి ప్రచారంలో సునీతా రెడ్డి

కడప, అక్షిత ప్రతినిధి :

):వైఎస్ వివేకా హత్య ప్రచారంపై కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్తానని వైఎస్ వివేకా కూతురు సునీత వెల్లడించారు. ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో వైఎస్ వివేకా హత్యా నిందితుల పేర్లను ఎక్కడా కూడా ప్రస్తావించవద్దని గురువారం కడప కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ముఖ్యంగా సునీత, షర్మిల , చంద్రబాబు, పవన్ కల్యాణ్ , నారా లోకేష్, పురందేశ్వరి, పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవిలు వివేకా హత్య కేసు అంశం మాట్లాడవద్దని వైసీపీ వైఎస్సార్ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు కడప కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో వైసీపీ ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డిని హంతకుడి గానూ, సీఎం జగన్ ఆయన్ను కాపాడుతున్నట్లుగానూ చేస్తున్న ప్రచారాలను ఆపాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిల తరుఫున ప్రచారం చేస్తున్న సునీత కేసుపై స్పందించింది. న్యాయం కోసం ప్రజాతీర్పు కోరుతుంటే వైసీపీ అడ్డుపడుతుందని, పులివెందులలో ప్రచారం చేయకుండా కేసులు వేస్తున్నారని ఆరోపించారు. ప్రచారంలో భాగంగా తాను ఇంటింటికి రాలేకపోతున్నానని, ఎన్నికల్లో షర్మిలను గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యపై మాట్లాడకూడదంటూ వైసీపీ నేతలు కోర్టుకు వెళ్లడంపై వివేకా కుమార్తె వైఎస్ సునీతా రెడ్డి స్పందించారు. న్యాయం కోసం ఇప్పుడు నేను ప్రజల ముందుకు వస్తే.. ఏం చేయాలో తోచక వైసీపీ నేతలకు వణుకు పుట్టి కోర్టుకెళ్లారని అంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పులివెందులలో వైఎస్ సునీతా రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. తన తండ్రి వివేకా హత్యకు గురై ఐదేళ్లుగా న్యాయపోరాటం చేసేది ప్రజలందరికీ తెలుసన్నారు. ఇక్కడ ఫెయిల్ అయిన వ్యక్తి ఇంకో దగ్గర ఎలా పనికొస్తాడు?.. ఈ ఐదేళ్లలో బయట మీడియా ముందు మాట్లాడింది ఐదుసార్లు మాత్రమే అని చెప్పుకొచ్చారు. తనకు జరిగిన అన్యాయంపై గత రెండు నెలలుగా మాట్లాడడం మొదలు పెట్టానన్నారు. ఈ ఐదేళ్లలో వివేకాను ఎంత అవమానించారో.. ఎవరు ఎన్ని మాటలు మాట్లాడారో అందరికి తెలుసన్నారు. ఐదేళ్లుగా నరకం చూపించిన ఇదే వైసీపీ నేతలు.. ఇప్పుడు న్యాయం కోసం ప్రజల ముందుకు వెళితే అనేక రకాలుగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మళ్లీ ఎక్కడ పై కోర్టుకు వెళతానో అని పులివెందుల నియోజకవర్గంలో తమకు సాయం చేసే వారిని బెదిరిస్తున్నారని అన్నారు. అవతల పార్టీ స్టేట్‌మెంట్ కూడా వినకుండా ఏకపక్షంగా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకొని వైసీపీ వారు రూల్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశఆరు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

సినిమా
CINEMA



## విలువలకు, సిద్ధాంతాలకు కట్టుబడే సినిమాలు తీస్తాను

'ఈ మధ్యే 'హ్యాపీడేస్' చూశాను. ఇప్పటికీ ఫ్రెష్‌గా అనిపించింది. ఈ సినిమాకు అన్నీ కుదిరాయి. రీరిలీజ్ చేస్తే ప్రజెంట్ యూత్ బాగా ఎంజాయ్ చేస్తారు. టైసన్ పాత్ర చాలా మేజిక్‌గా ఉంటుంది' అన్నారు శేఖర్ కమ్ముల. 17ఏళ్ల క్రితం ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమా 'హ్యాపీడేస్'. 2017లో విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని నమోదు చేసుకోవడమేకాక, అప్పటి యువతరాన్ని ఉర్రూతలూగించింది.

## లిమిట్స్ దాటి ప్రవర్తించకు!

సినిమాను తేలిగ్గా జనాల్లోకి తీసుకెళ్లడానికి వినూత్నంగా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఊహించని విధంగా వీధుల్లో కొచ్చేసి అల్లరి చేసేయడం, లైవ్ నడుస్తుంటే యాంకర్‌తో గొడవ పెట్టేసుకోవడం.. ఇలా అన్నమాట. ఇది ముందుగా ప్లాన్ చేసుకొని చేస్తున్న నాటకాలని తెలియని జనం ఆ గొడవని రిపీట్ చేసి చూడటం.. దీంతో సదరు చిత్రానికి ఆటోమేటిగ్గా ప్రచారం లభించడం.. ఇదో కొత్త స్ట్రాటజీ. ఈ పోకడ శృతిమించడంతో.. సాంఘిక మాధ్యమం వేదికగా ఇద్దరు వ్యక్తులకు నిజంగానే గొడవ జరిగినా.. అది కూడా పబ్లిసిటీ స్టంటే అంటున్నారు. రీసెంట్‌గా నభా నటేష్‌కీ, నటుడు ప్రియదర్శికీ ఎక్స్(ట్విటర్) వేదికగా మాటల యుద్ధం జరిగింది. ఈ గొడవ ఇప్పుడు ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. వివరాల్లోకెళ్తే.. హీరో ప్రభాస్ వాయిస్‌తో డబ్‌స్మాష్ వీడియోను నభా ఇటీవలే పోస్ట్ చేసింది.





## మిస్టర్ బచ్చన్ హంగామా..

రవితేజ హీరోగా హరీశ్‌శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'మిస్టర్ బచ్చన్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఉత్తరప్రదేశ్‌లో 30 రోజుల సుదీర్ఘ షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది. కీలక షెడ్యూల్‌ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్రబృందం అంతా కలిసి అయోధ్య బాలక్ రామ్‌ని దర్శనం చేసుకొని ఆశీస్సులు అందుకున్నారు. మిగిలిన నిర్మాణం పూర్తి చేసి త్వరలోనే సినిమాను విడుదల చేస్తామని నిర్మాత తెలిపారు. రవితేజ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే.



చూపులతో మాయ చేస్తున్న కేతిక శర్మ

# సాగర్ డ్యాం దిగువన డెడ్ స్టోరేజ్





**అక్షిత ప్రతినిధి, నాగార్జునసాగర్ :**

నాగార్జునసాగర్ డ్యాం దిగువ భాగాన టెల్ ప్లాంట్ లో పూర్తిగా నీటి నిలువలు కాలి చేసిన అధికారులు శనివారం సాగర్ టెల్ ప్లాంట్లో నీటి నిలువలు పూర్తిగా ఎండ కట్టడంతో తాగునీటికి దిగువ బాగాన వ్యవసాయం చేస్తున్న రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు.నాగార్జునసాగర్ తెలంగాణ పవర్ హౌస్ ద్వారా అత్యవసర సమయంలో రివర్స్ పంపింగ్ చేస్తూ పవర్ సప్లై చేస్తూ ఉండేవారు పూర్తిగా టెల్ ప్లాంట్ నీటి నిలువలు ఎండ కట్టడంతో రివర్స్ పంపింగ్ ద్వారా పవర్ ఉత్పత్తి నిలిపివేయనున్నారు. అధికారులు నిర్లక్ష్యంతోనే సాగర్ దిగువనున్న టెల్ ప్లాంట్ ద్వారా నీటిని పూర్తిగా నిలువలు ఎండగట్టారని దిగువ భాగాన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యాదాద్రి ఆలయంలో లక్ష పుష్పార్చన పూజలు





**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు...సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ముఖ మండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు వేదపండితుల, వేద మంత్రోచ్చారణ చేత,సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు...ఈకార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి.భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కు ఘన నివాళి

### కొత్తూరు స్తూపం వద్ద ఘనంగా నివాళి అర్పించిన ఎంసిపిఐ(యు) నేతలు




**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

సమాజంలో అట్టడుగు వర్గాల ఉన్న బహుజనుల రాజ్యాధికారమే అసలైన మార్పుకు మూలమని ఆ దిశలో వర్గ పోరాటాలను సామాజిక పోరాటాలను కలగలిపి ముందుకు తీసుకెళ్లాలని ఎంతో కృషి చేసిన గొప్ప బహుజన కమ్యూనిస్టు కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. శుక్రవారం రోజు అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ మూడవ వర్ధంతి సందర్భంగా రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలో గల గౌస్ స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూటికి 93% గా ఉన్న దళితులు గిరిజనులు మైనార్టీలు బీసీలు ఎంత కష్టపడ్డా వెనుకబడి ఉంటున్నారని అందుకు అగ్రవర్ణ పెట్టుబడి దారి పాలకుల విధానాలే ప్రధాన కారణమని అందుకోసం వర్గ సామాజిక చైతన్యాన్ని కలిగించేందుకు కామ్రేడ్ గౌస్ ఎంతో కృషి చేశారని వారి కృషిని ముందుకు సాగించేందుకు పార్టీని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న రిటైరు ఉపాధ్యాయులు రామబ్రహ్మం జిల్లా నాయకులు కందికొండ కుమారస్వామి ఎండి ఇస్మాయిల్ జన్ను రమేష్ సుబ్బారావు గణేష్ ఎల్లయ్య మల్లయ్య బిక్షపతి లతీఫ్ లతోపాటు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్‌కు ఇదే చివరి అవకాశం

### ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఫారం- 12 ను ఈ నెల 22 లోగా తప్పనిసరిగా అందజేయాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు ,అత్యవసర సేవలు అందించే శాఖల ఉద్యోగులందరికీ ఫారం- 12 అందినట్లు సంబంధిత శాఖల అధికారులు ధ్రువీకరణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు.శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో పోస్టల్ బ్యాలెట్ విషయమై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా శాఖల ద్వారా ఎంత మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం- 12 జారీ చేసింది ?ఎంతమంది తిరిగి ఇచ్చింది డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఉద్యోగి తనకు పోస్టల్ బ్యాలెట్ రాలేదని ఫిర్యాదు చేయకూడదని, ఒకవేళ అలాంటి ఫిర్యాదులు వస్తే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర సేవలు అందించే శాఖల ఉద్యోగులు, డ్రైవర్లు, ఆఫీసు సబార్డినేట్లు సైతం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలనిచెప్పారు. ఇంకా ఎవరైనా శాఖల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం- 12 తీసుకోనట్లయితే తక్షణమే తీసుకొని పూర్తి వివరాలతో నింపి సంబంధిత ధ్రువపత్రాలు జత చేసి సోమవారం నాటికి సమర్పించాలని అన్నారు. సోమవారం చివరిరోజని ,23 తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోస్టల్ బ్యాలెట్ ఫారాలను స్వీకరించడం జరగదని, ఇదే చివరి అవకాశమని ఆమె పునరుద్ఘాటించారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం సద్వినియోగం చేసుకునే ఉద్యోగులు ఎన్నికల సంఘం ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ కేంద్రాలకు ప్రత్యక్షంగా వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు.ఇతర రాష్ట్రాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పంపడం కుదరదని ఆమె స్పష్టం చేశారు.ఎన్నికల విధులకు నియమించబడి శిక్షణ తరగతులకు హాజరుకాని ఉద్యోగులకు షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని, ఎన్నికల విధుల నుండి మినహాయింపు పొందని వారందరూ ఈనెల 23 న సంబంధిత ఏఆర్ఓ స్థాయిలో నిర్వహించే రెమిడీయల్ శిక్షణా తరగతులకు హాజరుకావాలని, లేనట్లయితే అలాంటి వారిని సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ నోడల్ అధికారులతో సమీక్షిస్తూ ఆయా అంశాల వారీగా తగు సూచనలను జారి చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని , తక్కువ ఓటింగ్ శాతం ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, హోం ఓటింగ్ పై మరోసారి సమావేశాన్ని నిర్వహించాలని, సి-విజిల్ ,సువిధ వంటి ఆప్ లు చురుకుగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.







## సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

### కలెక్టర్ హరి చందన





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికలలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు.లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో సెక్టోరల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.సెక్టోరల్ అధికారులు అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, ఇతర సిబ్బంది విధులను సైతం తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాల కల్పనను పరిశీలించాలని, మహిళా సిబ్బందికి కనీస సౌకర్యాలైన టాయిలెట్, రాత్రి బస చేసేందుకు సదుపాయాలు ఉన్నది లేనిది పరిశీలించాలని ఆదేశించారు. సెక్టోరల్ అధికారులు విధుల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తప్పులు చేసేందుకు ఆస్కారం ఇవ్వద్దని, విధులను సక్రమంగా నిర్వహించేందుకుగాను సెక్టోరల్ అధికారులకు ఇచ్చిన హ్యాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని, ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశానికి రెవెన్యూ ఆధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు హాజరయ్యారు.

## భారత నౌకాదళ చీఫ్‌గా దినేష్ కుమార్ త్రిపాఠి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత నౌకాదళానికి కొత్త చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30న దినేష్ త్రిపాఠి కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు.అదే రోజు ప్రస్తుత నేవీ చీఫ్ ఆర్ హరి కుమార్ పదవీ విరమణ చేయనున్నారు. వైస్ అడ్మిరల్ త్రిపాఠి ప్రస్తుతం నావికాదళానికి డిప్యూటీ చీఫ్‌గా ఉన్నారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో, త్రిపాఠి చాలా ముఖ్యమైన బాధ్యతలను నిర్వహించారు. దినేష్ త్రిపాఠి ప్రస్తుతం భారత నావికాదళానికి డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్నారు. 1964 మే 15న జన్మించి 1985 జూలై 1న నౌకాదళంలో చేరారు. అతను ఖడగ్వాస్లాలోని రేవా సైనిక్ స్కూల్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. దినేష్ త్రిపాఠి కమ్యూనికేషన్స్ ,ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ నిపుణుడు. అధునాతన నావికా నౌకల్లో సిగ్నల్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఢిల్లీలో ఆపరేషన్స్ ఆఫీసర్, వెస్ట్రన్ ఫ్లీట్, డైరెక్టర్ ఆఫ్ నేవల్ ఆపరేషన్స్, డైరెక్టర్ ఆఫ్ నెట్‌వర్క్ సెంట్రిక్ ఆపరేషన్స్, డైరెక్టర్ ఆఫ్ నేవల్ ప్రాజెక్ట్స్. అతను ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఈస్టర్న్ ఫ్లీట్‌గా ఇండియన్ నేవల్ అకాడమీకి కమాండెంట్‌గా పనిచేశాడు. భారతదేశ సముద్ర రంగంలో పైరసీ పెనుముప్పుగా ఉన్న సమయంలో, చైనా కూడా తన కార్యకలాపాలను పెంచుకుంటున్న తరుణంలో దినేష్ త్రిపాఠి ఈ కొత్త బాధ్యతను స్వీకరించారు.

## హిందూపురంలో బాలకృష్ణ నామినేషన్

### భారీగా తరలివచ్చిన అభిమానులు

**హిందూపురం, అక్షిత ప్రతినిధి :**

హిందూపురం అసెంబ్లీ స్థానానికి టీడీపీ అభ్యర్థి, సినీనటుడు నందమూరి బాలకృష్ణ నామినేషన్ వేశారు. మూడోసారి హిందూపురం నుంచి పోటీ చేస్తున్న ఆయన శుక్రవారం సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటి నుంచి భార్యతో కలిసి నామినేషన్ కు బయలు దేరారు. ఈ సందర్భంగా ఆర్‌వో కార్యాలయం వరకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్వో కార్యాలయంలో ఎన్నికల అధికారికి బాలకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మూడోసారి హిందూపురం నుంచి పోటీ చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ఇచ్చిన మాటకు కట్టుబడుతారనే నమ్మకంతో ప్రజలు తనపై అభిమానం పెంచుకుంటున్నారని తెలిపారు.నాన్న ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి అడుగుపెట్టానని, అన్ని గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, మురికి కాలువలు నిర్మించానని వెల్లడించారు. కరోనా సమయంలోనూ ప్రజలకు అందుబాటు లో ఉండి పనిచేశానని పేర్కొన్నారు. అన్న క్యాంటిన్ ద్వారా ఉచితంగా అన్నదానం చేశామని బాలకృష్ణ వివరించారు. టీడీపీ - జనసేన - బీజేపీ కూటమిని తట్టుకునే శక్తి ఎవరికీ లేదని నందమూరి బాలకృష్ణ అన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం, 20 ఏప్రిల్ 2024
పేజీలు : 8



### భువనగిరి పార్లమెంట్ కు రెండవ రోజు ఐదు నామినేషన్లు దాఖలు



వార్త 8లో

# లోక్ సభ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా కళ్యాణ్ కుమార్‌దాస్

## పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన కలెక్టర్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోక్ సభ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా జిల్లాకు నియమించబడిన ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి రాగా , జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన తన చాంబర్లో పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా ఆమె గురువారం ప్రారంభమైన లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను, వివిధ రకాల ఫారాలు, డిపాజిట్ , తదిత అంశాలపై చర్చించారు. అంతకుముందు రిటర్నింగ్ అధికారి చాం బర్లో ఎన్నికల పరిశీలకులు రెవె న్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ ,డిప్యూటీఆర్ఓ నటరా జ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవికుమార్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మితో నామినేషన్ల కార్యక్రమాన్ని పరిశీలించారు. అంతేకాక వివిధ రకాల ఫారాలు, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ ఉన్నారు.



## బీ.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు...

వార్త 8లో



# నల్గొండ పార్లమెంట్‌కు 4 నామినేషన్లు దాఖలు

కలెక్టర్ హరి చందన



## భువనగిరికి తరలి వెళ్లిన సిపిఎం...! ఎర్రసైన్యం...!!

వార్త 8లో



## హస్తం గూటికి నరేందర్

వార్త 2లో

# బీఆర్ఎస్‌కు ‘విరిగినేని’ రాజీనామా

**నిడమనూరు, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ పార్టీ నేత, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య ఆ పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు. నిడమనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో శుక్రవారం ఈ మేరకు ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతో పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు వెల్లడించారు. భవిష్యత్ కార్యాచరణపై అనుచరులు, కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. పార్టీ లో బలమైన నేత గా పేరున్న అంజయ్య రాజీనామా చర్చనీయంశమైంది.





## మర్రి లక్ష్మారెడ్డి కళాశాలలో ఘనంగా 2కే 24 వార్షిక దినోత్సవ వేడుకలు..

వార్త 8లో

# హస్తం గూటికి నరేందర్

### ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన త్రిపురారం బిఆర్ఎస్ నేత నరేందర్, 200మంది

### డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కనుమరుగవుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. త్రిపురారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ చైర్మన్ బహునుతల నరేందర్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం స్థానిక రాజీవ్ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అనుకూలంగా ఉన్నాయని, దాని ఫలితంగా బిఆర్ఎస్ పార్టీ నుంచి భారీగా కాంగ్రెస్ లో వలసలు వస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలు, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన ఐదు న్యాయ గ్యారెంటీ లను కూడా పేద, బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పట్ల ప్రజలందరూ కూడా చాలా సంతృప్తిగా ఉన్నారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమన్నారు. మెజారిటీ కోసం మా వంతుగా కృషి చేయాలన్నారు. జానారెడ్డి హయాంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కనమరుగు అవుతుందని జోస్యం చెప్పారు. 25 ఏళ్ల పాటు ఆయన శిష్యుడిగా పనిచేశానని నరేందర్ తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, పెద్దదేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము, పసుల శ్రీకాంత్ సింగం ముత్తయ్య, గాలి మల్లేష్, గుండెబోయిన రామయ్య, బుడిగే సోమన్న, కొల్లి రాజు, కొల్లి రవి, ఐఎన్టియూసి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు సురేష్, దైద సురేష్, దైద రవి, వెంకటేశ్వర్లు, ఇమ్రాన్ పాల్గొన్నారు.

# నల్గొండ పార్లమెంట్ కు 4 నామినేషన్లు దాఖలు

### కలెక్టర్ హరి చందన



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోక్ సభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం నల్గొండ పార్లమెంటు నియోజకవర్గానికి4 నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థిగా బండారు నాగరాజు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, ధర్మ సమాజ్ పార్టీ తరఫున తలారి రాంబాబు ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) పార్టీ తరఫున వసుకుల మట్టయ్య ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేయగా, కిన్నెర యాదయ్య, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

# మా భూమిని కబ్జా చేసి వేధిస్తున్నారు.. భూభాధ్యుడు లాలగారి యాదయ్య.

### అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో బెదిరింపులు.

### ఎన్నిసార్లు కేసులు పెట్టిన న్యాయం జరగడం లేదు.

### సర్వే చేయడానికి వచ్చిన సర్వేయర్లను బెదిరిస్తూ వెనక్కి పంపుతున్న వైనం.

**అక్షిత ప్రతినిధి రంగారెడ్డి :**

–కష్టపడి పోగుచేసిన డబ్బుతో కొన్న భూమిలో కబ్జాలో ఉంటూ బెదిరింపులకు పాల్పడుతూ వేధిస్తున్నారని భూ బాధితులు తమకు న్యాయం చేయాలని ఆరోపణ చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామ రెవెన్యూలో సర్వే నెంబర్.1605, 1606, 1607 ల లో 28 ఎకరాల 30 గుంటల భూమి 60 సంవత్సరాల క్రితం జాగీర్దార్ కాలంలో ఎస్సీ మాల వర్గానికి చెందిన బూర సుబ్బయ్య, యంజాల లక్ష్మయ్య, అనుమల్ల రంగయ్య, హనుమల్ల రామయ్య కొనుగోలు చేయడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు వంశపారపర్యంగా సాగు చేస్తున్నారు. ఈ సందర్భంగా లాలాగారి యాదయ్య మాట్లాడుతూ ఈ సర్వే నెంబర్లలో గల మూడెకరాల భూమిని కొనుగోలు చేసివ్యవసాయం చేస్తున్నానని, ఈ పొలానికి ఉత్తరం వైపు 1608, 1611, 1612 సర్వే నెంబర్లలో బీసీ సమాచార వర్గానికి చెందిన పున్నం రమేష్, భూతరాజు యాదయ్య, దూత రాజు జంగయ్య, జాంగిర్ బాబు మియా, చిందం బీరప్ప, ఎం.నరసింహ వీరికి సంబంధించిన పొలం ఉంది. వీరు మా పొలాలపై కన్ను వేసి వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకున్న 2021 సంవత్సరంలో మంచాల మండలం వీఆర్వో శ్వేత ఎలాంటి సర్వే చేయకుండా వారు హక్కుదారులు కాకున్న తప్పుడు పత్రాన్ని సృష్టించి వారికి అప్పచెప్పారు. అప్పటినుండి మా పొలంపై దౌర్జన్యం చేస్తున్నారని మా పంటలను నాశనం చేస్తూ, మా భూమి కబ్జా చేస్తున్నారు. ఇప్పటికే 5 ఎకరాల భూమి కబ్జాకు గురైందని, అందులో భాగంగానే మంచాలకు పోలీస్ పలు కేసులు నమోదు అయ్యాయి. నాలుగు నెలల క్రితం పదిమంది అక్రమంగా మా భూమిలో చొరబడి పలు చెట్లు నాటి బోరు వేసే ప్రయత్నం చేయగా మేము అడ్డుకొని ప్రశ్నించగా మమ్మల్ని చంపుతామని బెదిరించడం జరిగింది. కులం తక్కువ వ్యక్తులకు మీకు భూమి ఎక్కడిదని దుర్భాషలాడుతూ అసభ్య పదజాలంతో దూషించారు. అక్రమంగా మా భూమిలో చేరబడ్డదే కాక కబ్జా చేసిన భూమిలో సగభాగం వారికి అప్పచెప్పితే తప్పుకుంటామని లేదంటే చంపేస్తామని బెదిరించడం జరిగింది. శుక్రవారం రోజున సర్వేయర్ సర్వే చేయడానికి రాగా సర్వేయర్ పై దౌర్జన్యం చేస్తూ అతని వెనక్కి పంపించడం జరిగింది. మాపై మహిళలపై మాతోపాటు ఉన్న మహిళలపై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేశారని తెలిపారు. కబ్జా చేసిన మా భూమిని మాకు అప్పజెప్పి న్యాయం చేయాలని మాపై దాడి చేసిన వారిని పోలీసులు కఠిన చర్యలు తీసుకోగలరని కోరడం జరిగింది.



# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని గన్నారం గ్రామంలో కాంగ్రెస్ యూత్ నాయకులు రసాల రత్నాకర్- సుస్మితల కుమార్తె “స్కందనిషి” జన్మదిన వేడుకలకు శుక్రవారం రోజు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి రెంటాల గోవర్ధన్ రెడ్డి ఉల్లంగుల నరసయ్య ఈరెడ్డి నరసింహారెడ్డి వశపాక రాజు జలగం యాకయ్య గన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు శెట్టి ఎల్లేష్ అబ్బురబోయిన సారంగం మద్దెల బోయిన సోమరాజు గన్నారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ యాదగిరి మండల ముఖ్యనాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలిస్తే కెసిఆర్ ఎంపీలను తాకట్టు పెడతాడు





- ఎమ్మెల్యేలను కూడా అమ్ముతాడు
- బి ఆర్ ఎస్ నాయకులకు మాట్లాడే హక్కు లేదు
- చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాస్వామ్యం గెలిచినట్టు

రామన్నపేట మండల కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ గెలిస్తే మాజీ సీఎం కేసీఆర్ ఆయన కూతురి కోసం ఎంపీలను తాకట్టు పెడతాడని ఎమ్మెల్యే వేముల వీరేశం సంచలన వ్యాఖ్యలు చేశారు. రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం సింగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ. బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పాలనపై ఇష్టారీతిన విరుచుకుపడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలలే అయిందని, పథకాల అమలుపై సంబంధం లేకుండా మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో మీరేం చేశారో? ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు బి ఆర్ ఎస్ నాయకులకు లేదని స్పష్టం చేశారు. భువనగిరి ఎంపీ స్థానానికి ప్రత్యేకత ఉందని, ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే సోనియా, రాహుల్ గాంధీలు సంతోషపడతారని అన్నారు. పట్టుదలతో పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించుకుంటే, బీఆర్ఎస్ వారికి తగిన గుణపాఠం చెప్పిన వాళ్ళమవుతామని కాంగ్రెస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరి రమేష్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని పెర్కవేడు గ్రామంలో బూత్ నెంబర్ 179, 181, 182 లలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ మరొకసారి ప్రధానిని చేయాలని బిజెపి నాయకులు శుక్రవారం రోజు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆరూరి రమేష్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెరుకవేడు శక్తి కేంద్రం ఇంచార్జ్ నిమ్మల అనిల్, మండల ప్రధాన కార్యదర్శి అబ్బోజు సుధాకర్ భూత్ ఇంచార్జ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది: జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించుకోవాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు, జిల్లాలోని పెంబర్తి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు లిస్టులో వారి పేరు నమోదును చెక్ చేసుకోవాలని, ఎన్నికల పోలింగ్ (మే 13) తేదిన అందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీగా ఓటును బాధ్యతాయుతంగా వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 24న మధుమేహ వ్యాధికి ఉచిత మందు పంపిణీ

క్రమంతప్పకుండ వాడితే షుగర్ కనుమరుగు

పండిట్ శ్రీనివాస్ గురూజీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడలో ఈ నెల 24న మధుమేహ వ్యాధికి ఉచిత మందు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోధిధర్మ ఆయుర్వేద వైద్య పీఠం వ్యవస్థాపకులు పండిట్ శ్రీనివాస్ గురూజీ తెలిపారు శుక్రవారం స్థానికంగా సీనియర్ జర్నలిస్టు ఖాజా హామిద్దీన్ తో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహ(షుగర్)వ్యాధితో బాధపడే వారికి ఉచితంగా వైద్యం చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కీ.శే.వీరరాఘవన్ వర్ధంతి రోజున ఉచిత ముందు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మ కాలనీ దగ్గర బుధ, గురు, శుక్రవారాల్లో మందు పంపిణీ చేయనున్నట్టు, హైదరాబాదులో తన కార్యాలయంలో శని, ఆది, సోమవారాల్లో మందు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తన వైద్యానికి సహకారం అందించిన జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ చేతుల మీదుగా ఈ మందు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. 90 రోజులపాటు ఈ మందు వాడినట్లయితే షుగర్ కంట్రోల్ ఉంటుందని తెలిపారు ముఖ్యంగా మద్యపానం అలవాటు ఉన్నవారు ఈ మందును వాడకూడదన్నారు. స్వచ్ఛమైన శిలాజత్, కర్పూల శీల జత్ అందించబడుతుందని తెలిపారు. ప్రస్తుతం లక్ష డోసులు తయారు చేశామని చెప్పారు. అవకాశాన్ని మధుమేహ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సిబ్బంది శివలింగం, రాము పాల్గొన్నారు.



# భువనగిరికి భారీగా కదిలిన సిపిఎం నాయకులు



**చేర్యాల,ఏప్రిల్ 19 అక్షిత ప్రతినిధి:**

సిపిఎం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి యం.డి. జహంగీర్ నామినేషన్ సందర్భంగా శుక్రవారం రోడ్డు షో, బహిరంగ సభకు ఉన్నందున జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణం, చేర్యాల మండలం, కొమురవేల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల నుండి గ్రామ, గ్రామాన భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, వామపక్ష ప్రజాతంత్రవాదులు, అన్ని వర్గాల ప్రజలు, మహిళలు భువనగిరి పట్టణానికి వందలాదిగా తరలి వెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ జహంగీర్ కి అల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపినందుకు ఆ పార్టీ రాష్ట్ర కమిటీకి,సిద్దిపేట జిల్లా కార్యదర్శి అందే బీరయ్య,జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి, రాళ్లబండి శశిధర్,సందబోయిన ఎల్లయ్య,గొడ్డుబర్లభాస్కర్, శెట్టిపల్లి సత్తిరేడ్డి,చేర్యాల మండల కార్యదర్శి కొంగరీ వెంకట్ మావో,జిల్లా కమిటీ సభ్యులు బద్దీపడిగే క్రిష్ణరెడ్డి బండకింది అరుణ్ కుమార్,ఆలేటి యాదగిరి, చొప్పరి రవి కుమార్, దాసరి ప్రశాంత్, తాటికొండ రవి,సింగిరెడ్డి నవీన,ఆత్తిని శారద,జాలిగాపు శిరీష,చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,పట్టణ కమిటీ సభ్యులు ఇప్పకాయల శోభ,ముస్త్యాల ప్రభాకర్, రాళ్లబండి భాస్కర్, పోలోజు శ్రీహరి, ఆముదాల రంజిత్ రెడ్డి,పుర్మ రాకేష్ రేడ్డి,బోయిని మల్లేశం,మెర్గోజు ప్రవీణ్,బొంగొని భాస్కర్ తదితరులు ఉన్నారుఉన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొత్తూరు గ్రామంలో పర్వతగిరి వెలుగు రిపోర్టర్ శ్రీనివాస్ తండ్రి దొడ్డ సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిగా శుక్రవారం రోజు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

## -ఉపాధి కూలిగా కాంగ్రెస్ నేత పరికపల్లి



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులకు పనులవద్ద కనీస సౌకర్యాలైన నీరు నీడ ప్రథమ చికిత్స బాక్సు సకాలంలో అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నరని మండుటెండల్లోఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు పనులవద్ద టెంట్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెద్దమునగాల గ్రామంలో చెరువులో పనిచేస్తున్న కూలీలతో పాటు ఆయన కూడా ఉపాధి హామీ కూలీ పని చేసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీలు ఎండలో పనిచేసిన కేవలం 30 రూపాయల నుండి 40 రూపాయలు మాత్రమే వస్తున్నాయని కూలీలు అవేధన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇంకుడుగుంతల పనిచేసిన నర్సరీ లో పనిచేసిన చేరువు పూడిక తీతలో పనిచేసిన కూలీలకు నేటికి డబ్బులు రాలేదని కూలీలు వాపోయారు. కేంద్ర ప్రభుత్వం కూలీలకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ఆధార్ యాప్ బ్యాంకు అనుసంధానం కొత్త కొత్త యాప్ లను తీసుకువచ్చి కూలీల గొంతు నొక్కుతుందన్నారు. యన్ యమ్ యమ్ ఎస్ సిస్టాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. పనిచేసిన పదిహేను రోజులలో కూలీ వేతనాలు అందించాలన్నారు. వడదెబ్బ తగలకుండా కూలీలకు పనులవద్ద షేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కూలీలకు ఓఆర్ యస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. సంవత్సరంలో రెండు వందల రోజుల పనిదినాలను కల్పించి రోజుకు ఆరు వందల రూపాయలను అందించాలన్నారు.

# డివిజన్ అధ్యక్షుని సమక్షంలో నూతన యువమోర్చా కమిటి నియామకం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

123 హైదర్ నగర్ డివిజన్ లో యువమోర్చా అధ్యక్షుడు కృష్ణ సంగని సమక్షంలో నూతన యువమోర్చా కమిటిని ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఉపాధ్యక్షుడిగా ఆకాశ్, ప్రధాన కార్యదర్శులు గా సాయితేజ ,ప్రసాద్, కార్యదర్శులుగా శామ్యూల్ మరియు సందీప్ సింగ్ లను నియమించటం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్ గౌడ్ ,ఓబీసీ అధ్యక్షులు శేషయ్య,కోశాధికారి బాలాజీ , ఉపాధ్యక్షులు మల్లేష్, కొడాలి ప్రసాద్,అభి తదితరులు పాల్గొన్నారు..

# పకడ్బందీగా ఈవీఎం, వీవీ ప్యాట్ ల తరలింపు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీగా ఈవీఎం, వీవీ ప్యాట్ లను తరలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శుక్రవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల గోదాము నుంచి మూడు నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచేందుకు ఈవీఎం, వీవీ ప్యాట్ ల తరలింపు ప్రక్రియను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారి 100-పాలకుర్తి అండ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, సహాయ రిటర్నింగ్ అధికారి 098-జనగామ ఆర్డీవో డి.కొమురయ్య, సహాయ రిటర్నింగ్ అధికారి 099-ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో డిఎస్. వెంకన్న లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం సూచనల మేరకు బ్యాలెట్ యూనిట్స్ (1085), కంట్రోల్ యూనిట్స్ (1085), వీవీ ప్యాట్స్ (1216) లను మూడు నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్ రూంలకు తరలించాలన్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ ల వివరాల స్కానింగ్ ను పకడ్బందీగా నిర్వహించి, ధృవీకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చెంచారపు శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెల రవి, బిజెపి పార్టీ ప్రతినిధి విజయభాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాశ్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మధిన వేడుకలు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం బీఆర్ యస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ జిల్లా పార్టీ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. పువ్వాడ అజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి భారీ కేక్ ను కుట్ చేశారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్ధనలు చేపట్టారు.అనంతరం మాజీ మంత్రి పువ్వాడ కు ఎంపి నామా నాగేశ్వరరావు ఎమ్మెల్సీ తాతా మధు టౌన్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు.



# తెలంగాణా ప్రయోజనాల కోసం గొంతెత్తి పోరాడుతా

## -నామ గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది : పువ్వాడ అజయ్

## -మార్పును అందిపుచ్చుకోవాలి : ఎమ్మెల్సీ తాతా మధు





**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

అధికారంలో లేమని అధైర్యపడొద్దు.నేను ఎవరికీ భయపడను.నన్ను మంచి మెజార్టీతో గెలిపించండి.మీకు అన్ని విధాలా అండగా ఉంటా.ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొంటానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యలయంలో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు.మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ పంపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం జిల్లా వాణిని గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తానని అన్నారు.గతం లో మంచి మెజార్టీతో గెలిపించారని ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేనని అన్నారు. కార్యకర్తల కష్టం వల్లనే మాకీ పదవులు అన్నారు. ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి కలిసి కేసీఆర్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించి, ప్రజలతో మమేకం కావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక మోసం దాగి వుందని ప్రజలు గ్రహించారని కసితో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి అబద్ధపు కాంగ్రెస్



ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఎంపీ గా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రయోజనాలు కోసం ప్రాజెక్టులు నిధులు హక్కులు రైతులు బడుగు బలహీన వర్గాల వారి కోసం మాట్లాడడం జరిగిందని చెప్పారు.అడ్డగోలుగా కృష్ణా నదీ నీటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని నీటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే బీఆర్ఎస్ ఎంపీ లు గెలవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా నామ పువ్వాడకు కేక్ తినిపించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామ గెలుపు చరిత్రాత్మకం అవుతుందని అన్నారు.నామ గెలుపు బీఆర్ఎస్ శిఖ లో మరో కల్కితరాయిగా మిగిలిపోతుందని అన్నారు. ప్రతి సారి నామకు ఖమ్మం నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీనే వస్తుందని ఈసారి కూడా గతాన్ని మించిన అద్భుతమైన మెజార్టీ వస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ వాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలని తెలిపారు.పోరాట పటిమతో పని చేసి నామను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఇప్పుడు కష్టపడి పని చేసే వారికి భవిష్యత్ లో తప్పనిసరిగా అవకాశాలుంటాయని చెప్పారు.పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసం నేపథ్యంలో ప్రజల్లో వచ్చిన మార్పు ను అందిపుచ్చుకుని విజయం వైపు పయనించాలని అన్నారు.ప్రజలతో మమేకమై నామ గెలుపునకు కష్ట పడి పని చేయాలన్నారు. నామ అజాత శత్రువు అని అన్నారు. జిల్లాలో ని జాతీయ రహదారుల వెనుక నామ ఉన్నారని చెప్పారు.రైతుకు బాసటగా నిలిచి కేంద్రం పై పోరాడి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసుకొనేలా పోరాడారని తెలిపారు.మనం గెలవాలంటే నిత్యం ప్రజల్లోనే ఉండాలని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం తో సహా 8 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నట్లు సర్వేలు వెల్లడించాయని మధు చెప్పారు.ఈ సందర్భంగా నామను పువ్వాడ అజయ్ కుమార్ ను సన్మానించారు.ఇంకా ఈ సమావేశంలో మేయర్ నీరజ కూరాకుల నాగభూషణం తాళ్లూరి జీవన్ బచ్చు విజయ కుమార్ వీరూ నాయక్ మెంతుల శ్రీశైలం బొమ్మెర రామ్మూర్తి దోకుపర్తి సుబ్బారావు మైనార్టీ నాయకులు తాజుద్దీన్ మక్బూల్ కర్నాటి కృష్ణ,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు నాయకులు రఘునాధపాలెం మండల నాయకులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొమ్మాయిగూడెం గ్రామంలో 41వ బూతులో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకై ప్రచారం నిర్వహించడం జరిగింది. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గోపగోని అశోక్, శక్తి కేంద్రా ఇంచార్జ్ వీరమల్ల వీరేష్, బిజెపి నాయకులు బెల్లి లింగస్వామి, సింగు శంకర్ రెడ్డి, పోల్కంపల్లి శివ, రేపాక లింగస్వామి, ఐలాపురం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఎకో మోటర్స్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం గణేష్ గార్డెన్ ఎదురుగా ఇల్లందు రోడ్డులో ఎస్ ఎస్ ఎకో మోటర్స్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ బైక్ లు శ్రేయోష్కరమని అన్నారు.ఈ సంధర్బంగా షోరూం యజమాన్యం పరిటాల కోటేశ్వరరావు మొర్రిమేకల వేణు ప్రసాథ్ లు మంత్రి తుమ్మల ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు మలిదు జగన్ లకావత్ సైదులు పార్టీ ముఖ్య నాయకులు తుపాకుల యలగొండ స్వామి మందడపు మనోహర్ మారం కరుణాకర్ రెడ్డి మేకల మల్లిబాబు యాదవ్ తదితురులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బిజేపి అభ్యర్ది నామినేషన్ దాఖలు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని 17-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి బిజెపి పార్టీ అభ్యర్థి గా తాండ్ర వినోద్ రావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.తన నామినేషన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ కి అందచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారయణ తదితురులు పాల్గోన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పార్టీని ఓడించండి ఎం.సి.పి.ఐ.యు అభ్యర్థి వనం సుధాకర్ ను గెలిపించండి

## ఎం.సి.పి.ఐ.యు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**




నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక చేవెళ్ల పార్లమెంటు బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బి ఎల్ యఫ్ బలపరిచిన ఎం సి పి ఐ (యు) అభ్యర్థి వనం సుధాకర్ ను గెలిపించాలని ఎం సిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్ ఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కామ్రేడ్ వనం సుధాకర్ గారు నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ. మోడీ ప్రభుత్వం దేశంలో దేశ సంపదని ఉన్నత వర్గాలకు దోచి పెడుతూ అంబానీ ఆదానిలకు ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతున్నారని ఆయన అన్నారు మతం పేరా దేవుళ్ళ పేరా విభజిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నాడని దుర్మార్గమైన పాలనకు గోరి కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు మేల్కొలుపు మేలుకోకపోతే భారత రాజ్యాంగాన్ని మార్చి ఆ స్థానంలో మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రైతాంగం గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడతా ఉంటే నల్ల చట్టాలు తేవాలని చాలా ప్రయత్నాలు చేశాడని దానికి రైతాంగం వేలాదిమంది దేశ నడిబొడ్డులో 13 నెలల పాటు సుదీర్ఘ పోరాటం తర్వాత దిగివచ్చి ముక్కు చెంపలు వేసుకుని మోడీ దిగివచ్చి నల్ల చట్టాల్ని పోరాట ఫలితంగా వెనక్కి తీసుకున్నాడని ఆయన గుర్తు చేశారు నేడు ప్రజలు వాటిని అనుభవిస్తున్నారన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న కామ్రేడ్ వనం సుధాకర్ ను రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) అభ్యర్థి వనం సుధాకర్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ , వికారాబాద్ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, పి భాగ్యమ్మ, పల్లె మురళి,ఎ పుష్ప,గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, వికారాబాద్ జిల్లా నాయకులు పి శేఖర్, సంగమ్మ,కిష్టయ్య, అనంతమ్మ,బి వై కే ఎస్ రాష్ట్ర నాయకులు కండెల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు హరీష్ గౌడ్, యార్లగడ్డ రాంబాబు, డి లక్ష్మి,బి.విమల, గూడ లావణ్య,బుసాని రవి, నాగభూషణం,ఎండీ సుల్తాన్ బేగం, అమీనా బేగం, రజియా బేగం, కీర్తి, జయ లక్ష్మి, శ్రీలత, రాజు,రాధ, వెంకటమ్మ రాములమ్మ, స్టాలిన్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎండాకాలంలో నీటి కొరత లేకుండా చూడాలి..

## ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే అధికారులను ఉపేక్షించం మాజీ ఎమ్మెల్యే....

**మేడ్చల్, అక్షిత బ్యూరో.19 ఏప్రిల్**

శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా లోని ప్రజలకు ఎండాకాలంలో నీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సందర్శించారు. డొమెస్టిక్ వాటర్ కనెక్షన్ ఉన్నవాళ్లకు సరైన సమయానికి నీళ్లు సరఫరా కావడం లేదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి దృష్టికి పలువురు తీసుకురాగా ఆయన వాటర్ బోర్డు కార్యాలయానికి వచ్చి అధికారులతో మాట్లాడారు. ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా, డొమెస్టిక్ కనెక్షన్ ఉన్నవాళ్లకు గంటల వ్యవధిలోనే నీటి సరఫరా జరగాలని అధికారులకు సూచించారు. డొమెస్టిక్ కనెక్షన్ల పేరిట కమెర్షియల్ కనెక్షన్ లు ఉన్నవారికి నీటిని సరఫరా చేస్తూ, దందాలు చేసే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహించదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఎండాకాలంలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా పనిచేస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. స్థానికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తాను ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు..



# పల్లా సుశీల జ్ఞాపకార్థం నిరుపేద అనాధ పిల్లలకు వస్తువులు పంపిణీ చేసిన పల్లా కిరణ్





**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ కుమార్ మాతృమూర్తి పల్లా సుశీల(పల్లా జాన్ రాములు భార్య)ఇటీవల మృతి చెందటంతో ఆమె పెద్ద కర్మ సంధర్భంలో అమె జ్ఞాపకార్థం నిరుపేద అనాధ పిల్లలకు కొత్త బట్టలు కొత్త చెప్పులు మరియు చాక్లెట్స్ బిస్కెట్స్ పంపిణీ చేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.

# వాహనాల దొంగలను పట్టుకున్న ఇంతెజార్గంజి పోలీసులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నగరంలో వాహనాల దొంగను అరెస్ట్ చేసిన ఇంతేజార్ గంజ్ పోలీసులు వారి నుండి4 టూవీలర్స్,ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు.కాగా ఈ ప్రెస్ మీట్ లో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఇంతే జార్ గంజ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు వాహనాలను పట్టుకోవడం లో ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందిని ఏసిపి అభినందించారు.



# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో భౌతిక దాడులను అరికట్టాలి

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో భౌతిక దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఎ.ఎస్.ఎ బి ఎస్ .ఏ , డి ఎస్ యు, ఎన్.ఎస్.యు, ఐ, టి ఎస్ ఎఫ్, ఎం ఎస్ ఎఫ్, ఫ్రాటర్ణలిటి, ఏ. ఐ. ఎస్. ఏ , ఎస్. ఎఫ్. ఐ సంఘాల నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీ అధ్యక్షులు అతిక్ హైమద్, ప్రధాన కార్యదర్శి కృప మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గ్లోబల్ ర్యాంకింగ్ లో ముందు వరుసలో ఉంటుందని వారు తెలిపారు. ఇలాంటి యూనివర్సిటీలో కొంతమంది మతోన్మాద ఏబీవీపీ ఆలోచనతో విద్యార్థులను వారి అకాడమిక్, నైపుణ్యాన్ని అడ్డుకుంటూ విద్యార్థుల మధ్య చిచ్చు పెడుతుందని వారు ఆరోపించారు. గత కొద్ది సంవత్సరాలుగా అనేక ఎలక్షన్స్ లో ఏబీవీపీ ఓటమిపాలవుతుందని వారు తెలిపారు. ఓటమిని జీర్ణించుకోలేని ఆ సంఘానికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు విద్యార్థులపై దాడులు చేస్తూ క్యాంపస్ లో అలజడి సృష్టిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఇతర విద్యార్థి సంఘాలను భౌతికంగా దాడులకు పాల్పడ్డారని తెలిపారు. ఇందులో భాగంగానే గత కొద్ది రోజుల క్రితం క్యాంపస్లో ఫేర్వెల్ పార్టీ కమిటీ మెంబర్ను సైతం భౌతికంగా దాడి చేసి గాయపరచాలని వారు తెలిపారు. ఈ విషయంపై క్యాంపస్ లో విద్యార్థి సంఘం నాయకుడిగా ఎన్నికైన వ్యక్తి వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారిపై కూడా దాడి చేశారని గుర్తు చేశారు. గుంపులు గుంపులుగా వచ్చి సామాన్య విద్యార్థులను సైతం దాడి చేయడమే కాకుండా గాయపడిన విద్యార్థిని హాస్పిటల్ కి తీసుకెళ్తుంటే అంబులెన్స్ ను సైతం అడ్డుకున్నారని వారు తెలిపారు. ఇలాంటి ఘటనపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యాజమాన్యానికి చెప్పినప్పటికీ వారు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా యూనివర్సిటీ యాజమాన్యం స్పందించి క్యాంపస్లో అలజడి సృష్టిస్తున్న వ్యక్తి తనపై చర్యలు తీసుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివ, మోతిన్ అఖిలపక్ష విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారి దుద్దెడ క్రాస్...రోడ్డు ప్రమాదంలో సందెల అశోక్ మృతి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



సిద్దిపేట జిల్లా దుద్దెడ క్రాసింగ్ టూల్ గేట్ వద్ద జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన సందెల అశోక్ (65) మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల పోలీసుల వివరాల ప్రకారం అశోక్ శుక్రవారం బచ్చన్నపేట ఇంటి నుండి తన ఆరోగ్య నిమిత్తము సిద్దిపేట ఆసుపత్రికి వెళుతుండగా దుద్దెడ క్రాసింగ్ వద్ద అటుగా వస్తున్న ఆటో డ్రైవరు అతివేగంతో ఆటో నడుపుతూ, అశోక్ వెళ్తున్నటువంటి మోటార్ సైకిల్ కు , డి కొట్టడంతో అశోక్ తలకు తీవ్రంగా గాయమై అధికంగా రక్తం పోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి ముగ్గురు కుమారులు భార్య ఉన్నారు. కాగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ఏరియా హాస్పిటల్ తరలించినట్లు తెలిపారు. అశోక్ కుమారుడు సందెల లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హరీష్ రావు ,కె సి అర్, సీఎం రేవంత్ రెడ్డిల ఎన్నికలు కావు ఇవి

## నల్ల పోచమ్మ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నేనే గెలుస్తా, ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**



మండలంలో ఈరోజు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో చేస్తూ మొదటగా కెసిఆర్ ఇష్టదైవమైనటువంటి కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామినీ దర్శించుకొని తిమ్మాయిపల్లి, భాష గూడెం, నర్మెట మీదుగా నంగునూర్ వరకు రోడ్ షో చేశారు. నంగునూరులో బిజెఆర్ చౌరస్తా దగ్గర మహిళలు, కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు, ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడుతూ నంగునూర్ నల్ల పోచమ్మ , కోనయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మెదక్ ఎంపీ అభ్యర్థిగా నేనే గెలుస్తానని, కామారెడ్డి లో ఓడిపోయినట్టు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓడిపోతారు అన్నారు. ఈ ఎన్నికలు హరీష్ రావుకు, కేసీఆర్ , కవిత సీఎం రేవంత్ రెడ్డి కి సంబంధించినవి కావు ఇవి దేశ భవిష్యత్ ఎన్నికలని ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. సిద్ధిపేటకు రైలు వస్తుందంటే ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం మా బీజేపీ ప్రభుత్వం తెప్పించింది. సిద్దిపేట టు వరంగల్ హైవే రోడ్డు బిజెపి ప్రభుత్వం చేపిస్తుందన్నారు. గ్రామాల్లో ఉండే స్మశానలు డంపింగ్ యార్డ్ లు, రైతు వేదికలు, సీసీ రోడ్లు, కల్లలు ప్రస్తుతం అక్క చెల్లెలు అన్నదమ్ములు పొద్దున చేసే ఉపాధి హామీ పని కూడా మా కేంద్ర ప్రభుత్వనీదే కూలీల పక్షాన నిలబడి ఈరోజు 300 కూలి డబ్బులను చెల్లిస్తుంది కూడా మా బీజేపీ ప్రభుత్వం అన్నారు. పదేండ్ల పాలనలో హరీష్ రావు కెసిఆర్ మన సిద్దిపేట జిల్లా కు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. నంగునూరు గ్రామానికి గ్రామపంచాయతీ లేదు మండల్ లో ఏ చెరువు చూసినా చెరుకు కాలువలేదు కాలువ పైసలు మాత్రం ఖజానా నుంచి ఖర్చు చేశారు. ఈరోజు చెరువులు, తవ్వించిన కాలువలు కు సిమెంటు లేక బిడు పడ్డాయి, పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలైనా పింఛన్ 4 వేల రూపాయలు ఇవ్వలేక పోతుంది. రైతులకు వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వలేక పోతుంది మి ఓటు కమలం గుర్తు రఘునందన్ రావు కు వేస్తే హరీష్ రావు , కెసిఆర్ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పదవులు ఎటు పోవు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్ రెడ్డి, జిల్లా అధికారం ప్రతినిధి వాసర యాదమల్లు, నర్మెట బూతు అధ్యక్షుడు కలకుంట్ల స్వామి,అనిల్, పప్పీ ,ఎల్లయ్య రాజు,వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా షేక్ లాల్ జాన్ పాషా

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ కు 2024-25 సంవత్సరంనకు ఇటీవల న్యాయవాదులకు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ప్రధాన కమిటీ ఎన్నిక జరిగింది. అనంతరం ప్రధాన కమిటీకి అనుబంధంగా న్యాయవాదుల ఎగ్జిక్యూటివ్ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీ నందు 19 మంది న్యాయవాదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా ఖమ్మం నగరానికి చేందిన షేక్ లాల్ జాన్ పాషా ఎన్నికైనారు. ఆయనతో పాటు ఎ తిరుపతిరావు ఎస్ వెంకటేశ్వరరావు గుప్తా తన్నీరు పాపయ్య పులి నరసింహారావు పాలడుగు వెంకయ్య చౌదరి ఎల్ కృష్ణ మోహన్ కొప్పుల రవికుమార్ సంపత్ కుమార్ కంచర్ల విజయ్ కుమార్ దారావత్ ప్రసాద్ జడ సురేష్ ఆవుల అనురాధ వెంకటరమణాచారి వేల్పుల సురేష్ దుర్గా రాణి రామానుజం మహేష్ స్పందనా రెడ్డి ముమ్మాడి సతీష్ లకు స్థానం కల్పించారు. ఈ సందర్భంగా ఈసి మెంబర్ లాల్ జాన్ పాషా మాట్లాడుతూ జిల్లా బార్ అసోసియేషన్ తో కలిసి న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కోర్ట్ నందు దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్నా సమస్యలను పరిష్కరించటానికి జూనియర్ న్యాయవాదుల సమస్యల పరిస్కారానకు కృషి చేస్తామని తెలిపారు. తనకు కమిటీ నందు అవకాశం కల్పించిన జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్ కి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకటేశ్వర రావుకి బార్ అసోసియేషన్ కమిటీకి సీనియర్ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొండపల్లి జగన్ మోహన్ రావు కి సీనియర్ న్యాయవాది షేక్ లతీఫ్ కి సీనియర్ న్యాయవాదులకు ధన్యవాదములు తెలిపారు.

# భువనగిరి పార్లమెంట్‌కు రెండవ రోజు ఐదు నామినేషన్లు దాఖలు



**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియయలో భాగంగా రెండవ రోజు శుక్రవారం నాడు ఐదు నామినేషన్లు దాఖలయ్యాయని భువనగిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే ఒక ప్రకటనలో తెలిపారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) అభ్యర్థిగా మహమ్మద్ జహంగీర్ ఒక సెట్,భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా డాక్టర్ బూర నర్సయ్య,సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా రచ్చ సుభద్రారెడ్డి,స్వతంత్ర అభ్యర్థిగా మెగావత్ చందు నాయక్ ఒక సెట్,స్వతంత్ర అభ్యర్థిగా రేకల సైదులు ఒక సెట్ నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జండగే కు వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

# బీ.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మరియు చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సోదరుడు శ్రీ నరేందర్ రెడ్డి ల సమక్షంలో 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి నుండి బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, మైనార్టీ మహిళా అధ్యక్షురాలు షేక్ బీబీ, శ్యామల, నికత్ ఫాతిమా తో పాటు పలువురు కీలక నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.

# భువనగిరికి తరలి వెళ్లిన సిపిఎం...! ఎర్రసైన్యం...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి కామ్రేడు ఎండి జాంగిర్ శుక్రవారం రోజున భువనగిరిలో నామినేషన్ వేయడానికి భువనగిరికి తరలి వెళ్లిన సిపిఎం ఎర్ర సైనికులు... బచ్చన్నపేట మండలం ప్రజలు మండల నాయకులు సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు అశోక్, అన్న బోయిన రాజు,ఎడబోయిన రవీందర్ రెడ్డి. బైరగోని బలరాములు. తాడూరి వెంకటమ్మ. తాడెం రాములు. పొన్నాల రాజవ్వ. చొక్కా సులోచన. బోడపట్ల బాలరాజు. జేరిపోతుల రవీందర్. బోదాసు సుధాకర్. పర్వతం నరసింహులు. గోలకొండ ఈదమ్మ. భాశెట్టి శోభ. బొట్టు కమలమ్మ. భావనపల్లి సంపూర్ణ. అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు...

# వంగాల రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన వంగాల రాజు వయస్సు 27 ఇటీవల మరణించగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి 50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి,గంగుల రాజిరెడ్డి,మందడి రవీందర్ రెడ్డి, జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, ఎంపిటిసి రేహాన్,వీరితోపాటు జనంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలమల లింగారెడ్డి,మాజీ సర్పంచ్ సంగిశెట్టి,సుదర్శన్,వంగాల గోపాల్, బండ దామోదర్ రెడ్డి,పబ్బు వెంకటేష్,పల్లపు రాములు, రేఖ సైదులు,అక్కనపెల్లి నాగేష్,బండ అంజిరెడ్డి, ఎమ్ ఎన్ రెడ్డి,చలమల శ్రీనివాస్ రెడ్డి, తంగడపల్లి బాబు,గట్టు కృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడి వార్షికోత్సవ వేడుకలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని జనంపల్లి గ్రామంలో అంగన్వాడి 1, 2 కేంద్రాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల్యంలో చిన్నారులకు అందజేయాల్సిన పౌష్టికాహారం గురించి అంగన్వాడి టీచర్ జి. లక్ష్మి వివరించారు. అలాగే విద్యార్థులకు ప్రీస్కూల్, అసైన్మెంట్ అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, అంగన్వాడి కేంద్రాలు మానసికంగా, శారీరకంగా



ఎదగడానికి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు సందీప్, వసంత ఆయాలు సత్తమ్మ, స్వప్న మరియు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 15 మంది మైనర్ డ్రైవర్లను జువనైల్ హెూం కు తరలించిన ట్రాఫిక్ పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎలాంటి లైసెన్స్ లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 15మంది మైనర్ డ్రైవర్లకు ఒక రోజు జువనైల్ హెూమ్ కి తరలించాల్సిందిగా కోర్టు తీర్పు ఇచ్చింది. వివరాల్లోకి వెళితే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఎలాంటి లైసెన్సు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 38 మైనర్ డ్రైవర్లు గుర్తించి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా



15 మంది మైనర్ డ్రైవర్లకు ఒక రోజు జువనైల్ హెూం కు తరలించాల్సిందిగా న్యాయమూర్తి తీర్పును వెల్లడించగా, మరికొద్ది మందికి జరిమానాలు విధించడం జరిగిందనీ అలాగే గత సంవత్సర కాలంగా ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఇప్పటి వరకు 113మంది మైనర్ డ్రైవర్ల ను జువనైల్ హెూమ్ కి తరలించడం జరిగిందని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ తెలియజేశారు. ఇకనైనా వాహనదారులు తమ పిల్లల యోగక్షేమాలతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వాహనాలు అందజేయవద్దని... ఇలాంటి చర్యలకు మైనర్ డ్రైవర్లతో పాటు తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు.

# మర్రి లక్ష్మారెడ్డి కళాశాలలో ఘనంగా 2కే 24 వార్షిక దినోత్సవ వేడుకలు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో. 19**

దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ లో మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% మేనేజ్మెంట్, ఫార్మసీ కళాశాలలో ఎలిసిఎం 2కే 24 పేరిట వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు కలిసి 4000 పైగా పాల్గొని వేడుకలకు ముఖ్య అతిధులుగా కళాశాల ఫౌండర్ సెక్రటరీ మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కళాశాల బోర్డు డైరెక్టర్స్, అను శ్రేయ రెడ్డి , ట్రెజరర్ మమత రాజశేఖర్ రెడ్డి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఫౌండర్ సెక్రెటరీ మల్కాజ్గిరి శాసనసభ సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాల వార్షిక దినోత్సవం వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, అలాగే ప్రతి సంవత్సరం కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ మురళీ ప్రసాద్, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ అర్ణబ్ మాలిక్ , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

